

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం 19, జూలై 2024 | 16 పేజీలు


# ముంపు ముప్పుపై అలర్ట్‌గా ఉండండి



- గత అనుభవాల రిత్యా ముందస్తు చర్యలు తీసుకోవాలి
- నేర పరిశోధనలో సీసీ టీవీల పాత్ర కీలకం
- ప్రధాన కూడళ్ళ వద్ద సీసీటీవీల ఏర్పాటుకు ఆదేశాలు
- సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ డా. శబరీష్

*ములుగు క్రైమ్, ప్రభాతవార్త :*

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశించారు. ములుగు జిల్లా పోలీస్

## ఓరుగల్లులో కాంగ్రెస్ భారీ బహిరంగ సభ

## కృతజ్ఞతగా రాహుల్‌ను ఆహ్వానిస్తాం - సీఎం రేవంత్‌రెడ్డి

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో అన్నదాతల సంబరాలు

# పల్లెల్లో పంట రుణమాఫీ సంబరాలు



16 పేజీలో

*హన్మకొండ బ్యూరో- ప్రభాతవార్త:*

ఎన్నో ఉద్యమాలకు, ఎన్నో భారీ బహిరంగ సభలకు నిలయమైన ఓరుగల్లు వేదికగా రాష్ట్రంలో పంట రుణమాఫీ జరుగుతున్న నేపథ్యంలో అతి త్వరలోనే రాహుల్‌గాంధీని ఆహ్వానించి ఓరుగల్లులో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేస్తామని గురువారం

# అన్నదాతకు ఆసరా

2 లో..

- లక్ష రుణమాఫీ షురూ
- తొలివిడతో 12906 మంది రైతులకు లబ్ధి
- ములుగు జిల్లాలో రూ. 69.97 కోట్ల రుణం మాఫీ
- సంబరాల్లో మునిగితేలుతున్న అన్నదాతలు
- సైబర్ నేరగాళ్లతో జర జాగ్రత్త అంటున్న అధికారులు

*ములుగు జిల్లా, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో పంట రుణాల నుంచి






























# రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ సొమ్ము

**-రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం**
**-మాట తప్పని.. మడమ తిప్పని నాయకురాలు సోనియమ్మ**
**-రైతును రాజు చేయడమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం**
**-వర్చువల్ విధానంలో ప్రారంభించిన రాష్ట్ర ముఖ్యమంత్రి**

*మహబూబాబాద్,జూలై18,ప్రభాతవార్త*

రాష్ట్రవ్యాప్తంగా రైతు రుణమాఫీపై ఇచ్చిన హామి మేరకు గురువారం రైతుల ఖాతాల్లో రూ.1లక్ష రుణమాఫీ చేశారు. ఈ మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వర్చువల్ విధానంలో రైతు రుణమాఫీ ప్రారం భించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటి పరిధిలో ఏటిగడ్డ



తండాలోని రైతువేధిక వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే, కలెక్టర్, ఎమ్మెల్సీలను అధికారులకు పుష్పగుచ్చాలు అందజేసి ఆహ్వానించారు. అనంతరం ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో హైద్రాబాద్ సచివాలయం నుండి ముఖ్యమంత్రి మాట్లాడుతూ రైతుల కళ్లలో ఆనందాన్ని చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని వారి ఆనందంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం లక్ష రుణమాఫిని నాలుగు విడుతల్లో చెస్తామని హామి ఇచ్చి అధికారంలోకి వచ్చాక కొంత నగదును మాత్రమే వేసి రైతులను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో రాహుల్‌గాంధీ వరంగల్ బహిరంగ సభలో ఇచ్చిన డిక్లరేషన్‌లో ఆరు గ్యారెంటిల్లో ఇప్పటికైనా ఐదు గ్యారెంటిలను అమలు చేశామని మిగిలిన రైతు రుణమాఫి గ్యారెంటిని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. సోనియా గాంధీ మాట తప్పదు మడమ తిప్పదన్నారు. ఇచ్చిన హామిల న్నింటిని ఏడాది పూర్తి కాకముందే అమలు చేసి చూపించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రకటిస్తే రాష్ట్రంలో పార్టీ భవిష్యత్తు



అంధకారంలో పడుతుందని, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ పూర్తిగా నష్టపోతుందని తెలిసి కూడా అమరుల త్యాగాలకు చలించి మరొక్క ప్రాణం కూడా పోకూడదని రాష్ట్రాన్ని ప్రకటించిన దేవత సోనియాగాంధీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ఎవరు కూడా ప్రతిపక్షాల మాటలు నమ్మి ఆందోళన చెందవద్దన్నారు. దేశ చరిత్రలో ఇప్పటి వరకు ఏ రాష్ట్రంలో లేనివిధంగా రైతు రుణమాఫిని అమలు చేస్తున్నామన్నారు. నా జీవితంలో ఈ రోజు ఎప్పటికి మరుపురాని రోజని తెలిపారు. రుణమాఫిలో భాగంగా మొదటగా లక్ష వరకు ఉన్న రుణాలకు 6098కోట్ల రూపాయాలను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. మిగిలిన రుణమాఫిని ఆగస్టు 15లోపు పూర్తి చేస్తామని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రంలోని పలు జిల్లాల రైతులు ఆనందం వ్యక్తంచేస్తూ ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపెట్టిందని వారు హర్షం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రికి తెలంగాణ రాష్ట్ర రైతాంగం తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రైతువేధిక ఎదుట రైతులు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అభిమన్యుడు, డిఈ విజయ్‌కుమార్, తహాశీల్దారు భగవాన్‌రెడ్డి, ఎవో తిరుపతిరెడ్డి, ఏఈవోలు, నాయకులు ఘనపురం అంజయ్య, చుక్కల ఉదయ్‌చందర్, ఎం.డి అరుణ్, గుగులోత్ వెంకట్‌నాయక్, మంగళంపల్లి కన్నా, సత్యమనోరమ, స్వర్ణలత, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్యం కాపాడమే అధికారుల లక్ష్యం

**కాటాపురం క్రాస్‌రోడ్డులో సైడ్ కాలువలో మురుగునీరు తొలగింపు**
**వచ్చిపోయే వర్షాలకు ఇబ్బందులు పడుతున్న ప్రజలు**
**దోమలు వృద్ధి  చెందకుండా కాలువలు శుభ్రం**
**కాలువ పనులు పరిశీలించిన కారోబార్, జీపి సిబ్బంది**

*మేడారం, జూలై 18, ప్రభాతవార్త:*

ప్రజలు వ్యాధుల భారిన పడకుండా ఆరోగ్యంగా ఉండాలనే  లక్ష్యంగా అధికారులు పారిశుధ్య పనులు చేపడుతున్నారు. మండలంలోని కాటాపూర్‌లో క్రాస్ రోడ్డు స్థూపం సమీపంలో సైడ్ డ్రైన్‌లో మురుగు నీరు నిల్వ లేకుండా జేసీబీతో మురుగునీటిని తొలగించారు. అదే విధంగా చర్చివాడలో సైడ్ డ్రైనేజీలతో సైతం పారిశుధ్య పనులు చేపట్టారు. వేసవి కాలం నుండి వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ పారిశుధ్య పనులు చేయించలేదని ఆ వాడలోని ప్రజలు ఆరోపించారు దోమలు పెరిగి దోమ కాటుతో ప్రజలు బెంబేలెత్తి పోతున్నారు. దుర్వాసన వెదజల్లుతందని అది కారుల దృష్టికి తీసుకెళ్లగా ఈ రెండు కాలువల్లో మురుగు నీరు లేకుండా తొల గించేందుకు పనులు  చేపట్టారు. గ్రామ పంచాయతీ కారోబార్



యాకూబ్ పాషా , గ్రామ పంచాయతీ సిబ్బంది పుల్లూరి నాగేష్, మాజీ వార్డు మెంబర్ సయ్యద్ హుస్సేన్, రెవెన్యూ సిబ్బంది శెట్టిపల్లి రామ కృష్ణలు పనులను పరిశీలించారు. ఇకపై దోమలు వ్యాప్తి చెందవని ప్రజలు ఇబ్బందులు లేకుండా ఉండవచ్చని తెలిపారు. స్థానికంగా నెలకొన్న సమస్యలు ఏమైనా ఉన్నట్లయితే  గ్రామ పంచాయతీ దృష్టికి తీసుకొస్తూ పరిష్కరిస్తారని తెలిపారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

ఇప్పటి వరకు మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్, టాయిలెట్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి ఇంకా ఏవైనా పనులు ఉంటే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు,అందరికీ అందాయాని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న మిడిదొడ్డివాడ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రం గురించిన వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఈవో వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



# అన్నదాతకు ఆసరా

**మొదటి పేజి తరువాయి**

విముక్తి పొందిన రైతుల సంబరాలు అంబరాన్నంటాయి. రైతులకు పంట రుణాల నుంచి విముక్తి కల్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ఆ హామీని నెరవేరుస్తూ చారిత్రాత్మకమైన అడుగు వేసింది. గురువారం సాయంత్రం 4 గంటలకు రైతులకు రుణమాఫీ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లాంచనంగా ప్రారంభించారు. తొలి దశో భాగంగా ములుగు జిలాలో రూ. లక్ష వరకు లోన్లు కలిగిన 12906 మంది రైతులు తొలి విడత రుణమాఫీలో లబ్ది పొందారు. రైతు ఖాతాలలో రూ. 69.97 కోట్ల రుణమాఫీ నిధులు జమ అవ్వ నున్నాయి. ఆగస్టు 15 లోపు





రూ. 2లక్షల పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ మేరకు ఈ ప్రక్రియను పూర్తి చేసేలా ప్రణాళికలను సిద్ధం చేసుకున్నది. రుణభారం నుంచి విముక్తి లభించడంతో జిల్లా వ్యాప్తంగా అన్నదాతలు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేసినందుకు కాంగ్రెస్ శ్రేణులు ఊరు వాడల్లో పెద్దఎత్తున సంబరాలు జరుపుకుంటున్నారు.

**సైబర్ నేరగాళ్లతో తస్మాత్ జాగ్రత్త :**

టెక్నాలజీ రోజురోజుకి కొత్త పుంతలు తొక్కుతున్న ఈ రోజుల్లో మంచి ఎంత జరుగుతుందో చెడు అంతే జరుగుతోంది. టెక్నాలజీని కొంత మంది దుర్విని యోగం చేస్తూ ఉన్నారు. ఈ కోవలోకి వచ్చేది సైబర్ నేరం. రైతులకు రుణమాఫీ జరగుతున్న వేళ సైబర్ నేరగాళ్ల రెచ్చిపోతున్నారు. ఆత్రుతతో తమకు రైతు రుణమాఫీ జరుగుతుందో లేదో అనే రైతులు వాట్సాప్‌లోకి వచ్చే ఏపీకే ఫైల్స్ లింకులను ఓపెన్ చేయకుండా అప్ర మత్తంగా ఉండాలని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు హెచ్చ రిస్తున్నారు. వాట్సాప్‌కి వచ్చే ఎలాంటి లింకులు ఓపెన్ చేయొద్దని రైతులకు సూచి స్తున్నారు. ఎవరైనా పొరపాటున లింక్ ఓపెన్ చేసి సైబర్ ఎటాక్ అయినా విషయంలో ఏదైనా ఫిర్యాదులు ఉంటే 1930 నంబర్‌కు కాల్ చేసి సమాచారం అందించాలని తెలిపారు.

# సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ సందేశాన్ని తిలకించిన రైతన్నలు

*సంగెం, జులై 18, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో గత 8 నెలల క్రితం జరిగిన శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో భాగంగా ఉమ్మడి రాష్ట్ర చరిత్రలో కాని ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర చరిత్రలో కాని లేని విధంగా తెలంగాణ రైతులకు ఏకంగా రెండు లక్షల రుణమాఫీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్‌రెడ్డి ఎలాంటి బ్యాంకు మేనేజర్లతో కొర్రీలు లేకుండా నేరుగా రైతు ఖాతాల్లో రెండు లక్షలు వేయడం హర్షించదగ్గ విషయమని, రైతులు ఆనందోత్సవాలతో ఉర్రీతలూగుతున్నారు. మొదటి విడుతగా లక్ష రూపాయలు జమ కాగా రెండో విడుత లక్షన్నరగా ఆగస్టు 15 వరకు చివరి దశగా రూపాయలు 50వేలు జమ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది. ఈ నేపథ్యంలో గురువారం రోజున సాయంత్రం 4గంటలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ చేసిన సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణవిముక్తి పొందిన తిలకించుటకు  అన్ని మండల కేంద్రాల్లోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ సందర్భంగా సంగెం మండల కేంద్రంలో రైతు వేదికలోని ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్‌లో మండల పరిధిలో రుణవిముక్తి పొందిన రైతులు అత్యంత ఉత్సాహంతో వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని తిలకిస్తూ హర్షం వ్యక్తం చేస్తూ తమ ఖరాల ధ్వనులతో రైతు వేదికలు మార్మోగాయి. అనంతరం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తూ ఘనంగా సత్క రించారు. ఈ కార్యక్రమంలో రైతులు మండల, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఒకరికొకరు కుంకుమలు చల్లుకొని మండల కేంద్రంలో భారీగా గుమికూడి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కందకట్ల కళావతి, తహసీల్దార్ రాజ్‌కుమార్, యూనియన్ బ్యాంక్ మేనేజర్ యాక అనిల్‌కుమార్, మండల వ్యవసాయాధికారి సీహెచ్ యాకయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి, మండల, జిల్లా నాయకులు జనగాం రమేష్, మెట్టుపల్లి రాజ్‌కుమార్ అడ్వకేట్ శ్రీనివాస్‌రెడ్డి, కందికట్ల నరహరి, సోమిడి అంజన్‌రావు, మెట్టుపల్లి రమేష్, గుమ్మడి హరిబాబు, నాగరాజు, జగన్నాథచారి తదితర మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచ్‌లు, కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మకం

## మానుకోట ఎమ్మెల్యే మురళీనాయక్



*గూడూరు, జూలై 18, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో అమలు చేస్తున్న రైతు రుణమాఫీ దేశంలోనే చారిత్రాత్మకమని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్ అన్నారు. రైతు రుణమాఫీ నేపథ్యంలో జాతీయ కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ, సిఎం రేవంత్‌రెడ్డికి, సంబంధిత మంత్రులకు కృతజ్ఞతలు తెలుపుతూ గూడూరు బస్టాండ్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతుల పంట రుణాలను ఏకకాలంలో రూ.31 వేల కోట్లు మాఫీ చేసిన చరిత్ర దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకు లేదని, గతంలో 2004లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సిఎం వైఎస్సార్ రూ.లక్ష చొప్పున పంట రుణమాఫీ చేయగా ఆ తర్వాత మళ్లీ ఇప్పుడు రేవంత్‌రెడ్డి ప్రభుత్వమే ఆ సాహసం చేసిందన్నారు. ముందుగా హామీ ఇచ్చిన విధంగా ఆగస్టు 15లోగా రూ.2 లక్షల పంట రుణమాఫీని అమలు చేసే దిశగా చర్యలు చేపడుతున్న ప్రభుత్వం తొలి విడతగా రూ.లక్ష లోపు పంట రుణాలు కలిగి ఉన్న రైతులకు రూ.7 వేల కోట్ల రుణమాఫీని గురువారం చేస్తున్నారని, ఇందులో మహబూబాబాద్ నియోజకవర్గంలో 10641 మంది రైతులకు రూ.58.6 లక్షలు మాఫీ చేస్తున్నారన్నారు. ఈ నెలాఖరునాటి కల్లా రూ.1.50 లక్షల పంట రుణాలు కలిగిన రైతులకు రుణమాఫీ చేస్తారని, ఆగస్టు 15 నాటికి రూ.2 లక్షలు పంట రుణాలు ఉన్నవారికి మాఫీ చేస్తారని అన్నారు. రైతు రుణమాఫీపై బిఆర్ఎస్ పలు విధాలుగా మాట్లాడి కాంగ్రెస్ పార్టీని బదనాం చేసే విధంగా వ్యవహరించారని అన్నారు. పంట రుణమాఫీ అమలు చేస్తే తాను రాజకీయ సన్యాసం చేస్తానని మాట్లాడిన హరీష్‌రావు ఇప్పుడేమంటారని అన్నారు. అయనకు చిత్తశుద్ధి ఉంటే శుక్రవారం సాయంత్రం కల్లా హైదరాబాద్‌లోని అమరవీరుల స్థూపం వద్దకు చేరుకొని అక్కడ తన పదవికి రాజీనామా చేసి రాజకీయాల నుండి నిష్క్రమించాలని అన్నారు. మాట తప్పని, మడమ తిప్పని పార్టీగా కాంగ్రెస్ ప్రజల హృదయాలోల్లో నిలిచిపోతుందని, రుణమాఫీ సందర్భంగా గ్రామగ్రామాన సంబురాలు జరుపుకోవాలని, రైతులందరికీ దీని గురించి వివరించి ఏకకాలంలో రుణమాఫీ కాంగ్రెస్‌పార్టీ వల్లనే సాధ్యమైందని చెప్పాలన్నారు. ఈ స్ఫూర్తితో వచ్చే స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామపంచాయతీలను ఏకగ్రీవం చేసుకోవాలని కాంగ్రెస్ శ్రేణులకు ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి, రాహుల్‌గాంధీ, భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వర్‌రావుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. బాణాసంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, ఎం రమేష్‌చందర్‌రెడ్డి, ఎం ప్రదీప్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్‌రెడ్డి, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ మధు, ఎంఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, వాంకుడోతు కొమ్మాలు, ఎండి రసూల్, చంటి స్వామి, వీరస్వామి, యాకయ్య, సయ్యద్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అన్ని గ్రామాలలో గురువారం ఉదయమే ఆయా గ్రామాల కాంగ్రెస్‌పార్టీ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు నిర్వహించారు.

# రుణమాఫీ ద్వారా పిఎసిఎస్ సభ్యులందరికీ లబ్ధి



*గూడూరు, జూలై 18, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రూ.2లక్షల పంట రుణమాఫీ పథకం కింద గూడూరు పిఎసిఎస్ పరిధిలోని రైతు సోదరులందరికీ లబ్ధి చేకూరుతుందని ఆ సొసైటీ చైర్మన్ చల్లా లింగారెడ్డి అన్నారు. పంట రుణమాఫీపై గూడూరు పిఎసిఎస్ కార్యాలయం వద్ద గురువారం చైర్మన్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిఎం ఫ్లెక్సీ ఏర్పాటు చేసి నూటొక్క కొబ్బరికాయలు కొట్టి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామితో కలిసి సిఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా చైర్మన్ చల్ల లింగారెడ్డి మాట్లాడుతూ రుణమాఫీ వల్ల పిఎసిఎస్ పరిధిలో ఉన్న సుమారు రూ.6 కోట్ల పంట రుణాలు మాఫీ కానున్నాయన్నారు. సిఎం రేవంత్‌రెడ్డికి రైతులు రుణపడి ఉంటారన్నారు. గతంలో పంట రుణమాఫీ సక్రమంగా అమలు చేయడంలో విఫలమైన బిఆర్ఎస్ పెద్దలు కాంగ్రెస్‌పార్టీని ఎద్దేవా చేసే విధంగా మాట్లాడారని, బిఆర్ఎస్ నాయకులు ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ప్రతి దానికి అనవసర రాద్ధాంతం చేయకుండా రాష్ట్రాభివృద్ధి కొరకు ప్రభుత్వంతో కలిసి పని చేయాలన్నారు. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పని చేయాలన్న సంకల్పంతోనే తాను అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీలో చేరానని లింగారెడ్డి అన్నారు. తన గురించి కొంతమంది వ్యంగ్యంగా మాట్లాడుతున్నారని, రాజకీయాల్లో తానేమీ చిన్న పిల్లవాడిని కానన్నారు. విభేదించి మాట్లాడకుండా పార్టీ గొడుగు నీడన అందరితో కలిసి పని చేసేందుకు ప్రయత్నించాలన్నారు. సంబురాల్లో భాగంగా కార్యాలయం ముందు బాణాసంచా పేల్చి హడావిడి చేసారు. కార్యక్రమంలో అమరేందర్‌రెడ్డి, యాకాంబ్రం, శివకృష్ణ, కన్నబోయిన వెంకన్న, చల్ల వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, యాకుబ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించిన రైతులు

*గంగారం, జూలై 18, ప్రభాతవార్త*

రాష్ట్రంలో రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని సిఎం లాంఛనంగా ప్రారంభించిన కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా గంగారం మండల రైతులు వీక్షించారు. మండల కేంద్రం లోని రై తు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన వీడియో కార్యక్రమంలో పాల్గొన్న రైతులు, నాయకులు రైతు రుణమాఫీని ఏకకాలంలో అమలు చేస్తున్న సిఎం రేవంత్‌రెడ్డికి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావులకు కృతజ్ఞతలు తెలుపుతూ తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఈసం రమ, తాజా మాజీ ఎంపిపి సువర్ణపాక సరోజనజగ్గారావు, మాజీ వైస్‌ఎంపిపి మూడిగ వీరభద్రపోతయ్య, పార్టీ మండల అధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, ఎడిఎ లక్ష్మీనారాయణ, తహసీల్దార్ రాము, ఎఇఒలు మునిప్రసాద్, కిషోర్‌కుమార్, దరిపిష్, అంకుశావలి పాల్గొన్నారు.



## ఎస్‌వివి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

*కేసముద్రం, జూలై 18, ప్రభాతవార్త*



నిబంధనలకు విరుద్ధంగా పని చేస్తున్న ఎస్‌వివి పాఠశాల యాజమాన్యంపై, జిల్లా విద్యాశాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర విద్యాశాఖ కమీషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు డెమోక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, కోకన్వీనర్ మున్నా గణేష్ తెలిపారు. ఎస్‌వివి స్కూల్‌లో శ్రీ చైతన్య స్కూల్ పేరుతో అడ్మిషన్లు తీసుకుంటు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న తీరుపై ఆధారాలతో సహా ఫిర్యాదు చేసినా జిల్లా విద్యాశాఖాధికారులు పట్టించుకోలేదని కమిషనర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. టెక్నో కరికులం పేరుతో అధిక మొత్తంలో తల్లిదండ్రుల నుండి ఫీజులు వసూలు చేస్తున్న తీరు గురించి, అధిక ధరలకు పుస్తకాల విక్రయం గురించి కూడా వివరించినట్లు తెలిపారు. విద్యాశాఖ కమీషనర్ వెంటనే ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేసారు.




## గూడూరులో అంగన్వాడీల ర్యాలీ

*గూడూరు, జూలై 18, ప్రభాతవార్త*




అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమ ప్రచారంలో భాగంగా గురువారం మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు అవగాహన ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను అందించేందుకు నూతనంగా అమలు చేస్తున్న విధానాల గురించి వివరించేందుకు ఈనెల 24 వరకు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ఈ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తున్నారని, తల్లిదండ్రులు తమ చిన్నారులను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి కొత్త విధానం ద్వారా అందిస్తున్న పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా అవకాశం కల్పించాలని కోరారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లతో పాటు గూడూరు గ్రామపంచాయతి పరిధిలోని అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

*గూడూరు, జూలై 18, ప్రభాతవార్త*



సేవా రంగంలో డాక్టరేట్ పొందిన తేజావత్ వినీత్‌నాయక్ మండలంలోని ఏపూరు యుపిఎస్ విద్యార్థులకు గురువారం స్కూల్ బ్యాగ్స్ పంపిణీ చేసారు. గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్ బంధువైన వినీత్‌నాయక్ డాక్టరేట్ పొందిన నేపథ్యంలో పాఠశాల విద్యార్థులకు స్ఫూర్తినివ్వాలన్న లక్ష్యంతో స్కూల్ బ్యాగ్స్ పంపిణీ ప్రక్రియ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తులో ఈ గ్రామంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. పాఠశాలకు చెందిన 37 మంది విద్యార్థులకు ఈ స్కూల్ బ్యాగ్స్ గురువారం పంపిణీ చేసారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మౌనికదిలీప్‌నాయక్, మాజీ ఉపసర్పంచ్ బయ్య మల్లేషం, పాఠశాల హెచ్‌ఎం లింగయ్య, కార్యదర్శి రజిత, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాట ఇచ్చాం నెరవేర్చాం

*కేసముద్రం, జూలై 18, ప్రభాతవార్త*

రాష్ట్రంలో రైతుల పంట రుణాలను ఏకకాలంలో మాఫీ చేస్తామని ఎన్నికల ముందు కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన మాటను తుచ తప్పకుండా ఇప్పుడు అమలు చేస్తున్నదని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్యా మురళీనాయక్, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిలు అన్నారు. తొలి విడతలో రైతు రుణమాఫీ అమలు చేస్తున్న క్రమంలో కేసముద్రం మండలంలో గురువారం నిర్వహించిన సంబురాల్లో ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు పాల్గొన్నారు. ఈమేరకు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీకి వారు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రుణమాఫీతో రాష్ట్రంలోని 40 లక్షల మంది రైతులు లబ్ధి పొందుతున్నారన్నారు. ఆగస్టు 15నాటి కల్లా పూర్తిశాతం రుణమాఫీ అమలు చేయడం జరుగుతుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్‌రెడ్డి, దస్రునాయక్, బండారి దయాకర్, కదిరె సురేందర్, రావుల మురళి, తోట వెంకన్న, బాలునాయక్, ముదిగిరి సాంబయ్య, బానోతు వెంన్న, కుమారస్వామి, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# అటవీ హక్కుల పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలి

-తెలంగాణ ఆదివాసి

గిరిజన సంఘం డిమాండ్

కాటారం, జూలై 18, ప్రభాతవార్త

అటవీ హక్కుల పట్టాలకు పంట రుణాలు ఇవ్వాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ పక్షాన డిమండ్ చేయడం జరిగింది. గురువారం కాటారం మండల కేంద్రంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటి సమావేశం జిల్లా అధ్యక్షులు సూదుల శంకర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించడం జరిగింది. తదనంతరం తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ మాట్లాడుతూ...ఎన్నో ఏళ్లుగా పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల పత్రాలకు పంట రుణాలు ఇవ్వడం లేదని వారు అన్నారు. రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయించి పంట పెట్టుబడి పెట్టడం మూలంగా పండిన పంట మొత్తం వారికే తాకట్టు పెట్టడం అవుతుందని,



పోడు రైతుల మీద ప్రభుత్వాలు వివక్ష విడనాడాలని అన్నారు. ఈ జిల్లాలో అటవి పట్టాలు పొందిన రైతులు పదివేల వరకు ఉంటారని ఇంత పెద్ద సంఖ్యలో ఉన్న రైతులు పంటలకు పెట్టుబడి సరైన సమయంలో అందక తీవ్రంగా నష్టపోవలసిన పరిస్థితి నెలకొంటుందని, అట్లాంటి పరిస్థితి రాకుండా ప్రభుత్వం ఆదుకోవాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆగస్టు 9వ తారీఖున కాటారం మండల కేంద్రంలో జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవంకి పెద్ద సంఖ్యలో ఆదివాసి మేధావులు, ఉద్యోగులు, పెద్దలు, యువతీ యువకులు, విద్యార్థులు, మహిళలు ఆదివాసి ప్రజానీకం అంత పెద్ద సంఖ్యలో హాజరై ఆదివాసి కలలు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా ఈ యొక్క సభను ప్రపంచ ఆదివాసి దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదరం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటి సభ్యులు మేకల రాజు, తడండ్ల శ్రీను, మద్దూకూరి శ్రీను, బిల్లం శరత్, కాపుల విజయ్, దయ్యం వినోదర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోట్రేడ్ ఎక్స్‌ఫో పోస్టర్ల ఆవిష్కరణ

మహాముత్తారం, జూలై 18, ప్రభాతవార్త

జయశంకర్ జిల్లా భూపాలపల్లి మహాముత్తారం మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫోటోట్రేడ్ ఎక్స్పోపోస్టర్ల ఆవిష్కరణ గావించారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం మరియు ఫోటో టెక్ ఆధ్వర్యంలో జులై 26,27,28 తేదీలలో హైదరాబాద్ ఎల్‌బి నగర్‌లోని కేబిఆర్ కన్వెన్షన్ హాల్‌లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్‌లను మహాముత్తారం మండల తహసీల్దార్ శ్రీనివాస్ చేతుల మీదుగా అవిష్కరించారు. తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ...ఫోటో ఎగ్జిబిషన్‌లు ఫోటో గ్రాఫర్లకు నూతన టెక్నాలజిని అందించడంలో తోడ్పడతాయని అన్నారు. అలాగే రాష్ట్ర సంక్షేమ



సంఘం నిర్వహిస్తున్న కుటుంబ భరోసా పథకం గురించి తెలుసుకొని ఇది ఎంతో అద్భుతమైన కార్యక్రమం అని కొనియాడారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు ఎండి రఫీ మాట్లాడుతూ...హైదరాబాద్‌లో జరుగు ఫోటో ట్రేడ్ ఎక్స్పోకు జిల్లా నుండి అధిక సంఖ్యలో ఫోటో అండ్ వీడియా గ్రాఫర్స్ మిత్రులు పాల్గొని టెక్నాలజి పరంగా వస్తున్న మార్పులను తెలుసుకొని ఎక్స్పోను విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు యండి రఫీ గోపరాజు, మాదసి సతీష్, మండల అధ్యక్షులు ఎండి గులాం పాషా, ఉపాధ్యక్షులు తాల్లపల్లి సుధాకర్, ప్రధాన కార్యదర్శి బౌతు రాజ్‌కుమార్, నరేష్, సాజు, ప్రశాంత్, శివకుమార్, హరీష్ పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

-రుణమాఫీతో పండుగల మారనున్న వ్యవసాయం

-భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

-రేగొండలో బైక్ ర్యాలీ

-సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

రేగొండ, జూలై 18, ప్రభాతవార్త

ఎన్నికల హామీలో భాగంగా రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. రైతుల రుణమాఫీ చేసినందుకు గురువారం మండల కేంద్రంలో రైతులతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ర్యాలీలో పాల్గొని అనంతరం పోలీస్ స్టేషన్ సమీపంలోని



ఇందిరమ్మ విగ్రహం వద్ద ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏకకాలంలో రుణమాఫీ చేయబోతున్నామని తెలిపారు. యాదగిరి లక్ష్మీనరసింహస్వామి వారి సాక్షిగా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని ప్రకటించిన తేది లోపే సంపూర్ణంగా రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు సోనియా గాంధీ ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణలో 6 గ్యారంటీలను అమలు చేస్తున్నామని అన్నారు. ఆరు గ్యారంటీలో ఇప్పటికే రుణమాఫీతో సహా నాలుగు గ్యారంటీలను అమలు చేశామని గుర్తు చేశారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాయశక్తుల కృషి చేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో భూపాలపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని అన్నారు. గత ప్రభుత్వం రైతులకు మాయమాటలు చెప్పి మోసం చేసిందని ఆరోపించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రుణమాఫీ మిత్తిలకు కూడా సరిపోలేదని విమర్శించారు. రైతు రుణమాఫీతో తెలంగాణ మొత్తం వ్యవసాయం పండగల మారిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ గౌడ్, రాష్ట్ర ట్రేడ్ యూనియన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయనేని సంపత్ రావు, కాంగ్రెస్ జిల్లా నాయకులు గుటోజు కిష్టయ్య, మోడెమ్ ఉమేష్ గౌడ్, పున్నం రవి నడిపెల్లి శ్రీనివాసరావు, కేసిరెడ్డి ప్రతాపరెడ్డి, అయిలీ శ్రీధర్ గౌడ్, మైస బిక్షపతి, ఇప్పకాల నరసయ్య, బొజ్జం రవి, శనిగరపు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## మడతపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

రేగొండ, జూలై 18, ప్రభాతవార్త



మండలంలోని మడతపల్లి గ్రామంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసినందుకు ముఖ్యమంత్రి చిత్రపటానికి గ్రామస్తులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పాలాభిషేకం చేశారు. గ్రామంలోని గ్రామపంచాయతీ ఆవరణంలో ఏఈఓ గోవర్ధన్ ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఎం చిత్రపటంతో పాటు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ ఒకేసారి రుణమాఫీ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభివృద్ధికి పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుకు ధన్యవాదాలు అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కుటుంబ నరహరి, కాంగ్రెస్ గ్రామ కమిటి అధ్యక్షులు జంగిలి దేవేందర్, యూత్ అధ్యక్షులు చక్రపు నరేష్, నాయకులు గొండె సురేష్, సబ్బిడి సురేందర్ రెడ్డి, సూర మహేందర్, సుర వేణు, కొయ్యడ బిక్షపతి, దురిశెట్టి రాజు, గుర్రం రాజబాబు, అలువాల రాజయ్య, మోటపోతుల సతీష్, సూర శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ

మహాముత్తారం, జూలై 18, ప్రభాతవార్త



రైతు రుణమాఫీ 2024 నిధుల విడుదల కార్యక్రమం (ప్రతి రైతు కుటుంబానికి 2 లక్షల వరకు రుణమాఫీ) గురువారం బోర్లగూడెం గ్రామ పంచాయతీలోని రైతు వేదికలో జరిగిన ముఖ్యమంత్రి, మంత్రి వర్గ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న బోర్లగూడెం గ్రామ రైతులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మాటకి కట్టుబడి ప్రతి కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ కార్యక్రమం చేపట్టింది. ఇందుకు యావత్ తెలంగాణ రైతాంగం ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీకి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి తెలంగాణ రైతులు, ప్రజలు జేజేలు పలుకుతున్నట్లు తెలిపారు.

## మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం

కాటారం, జూలై 18, ప్రభాతవార్త

కాటారం మండలంలోని గంగారం మోడల్ స్కూల్లో ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలపై గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై అభినవ్ మాట్లాడుతూ...గంజాయి అమ్మిన సరఫర చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని వివరించారు. ఈవ్‌టీజింగ్‌కు పాల్పడే వ్యక్తులపై కొరడా జులిపిస్తామన్నారు. గ్రామాలు, మండల కేంద్రాల్లో ర్యాష్ డ్రైవింగ్ చేస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కుల గణన చేపట్టాలి

**- బిసిలు అంటే బ్రిలియంట్‌క్యాస్ట్**

**- మేమెంతో మాకంత వాటా కావాలి**

**బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్**




హనుమకొండ ఎడ్యుకేషన్, జూలై 18, (ప్రభాతవార్త):

బీసీలు దూరం కావడం కారణంగానే గత ఎంపీ ఎన్నికల్లో బిజెపికి మెజార్టీ తగ్గిందని ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కళ్ళు తెరిచి బీసీ కుల గణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. హన్మకొండ హంటర్‌రోడ్‌లోని సత్యం కన్వెన్షన్ హాల్‌లో ఈ రోజు ఉమ్మడి వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ అధ్యక్షతన సమగ్ర కుల గణన యాత్ర సభ జరిగింది. జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీసీలు అంటే బ్రిలియంట్ క్యాస్ట్ అని బ్యాక్ వర్డ్ క్లాస్ కాదని తెలిపారు. మనకున్న తెలివి ప్రపంచంలో ఎవరికి లేదని దమ్ము ధైర్యం ఉన్న కులం బీసీ అని తెల్పి చెప్పారు. బీసీలు లెక్కలు తీయమంటే ప్రభుత్వాలు బాధ ఎందుకని ప్రశ్నించారు. గత శాసనసభ ఎన్నికల ముందు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోపు కుల గణన చేపడతామని చెప్పినట్లు గుర్తుచేశారు. ఇచ్చిన మాట విధంగా బీసీ కులగణన చేపట్టి సిఎం రేవంత్ రెడ్డి స్థానిక సంస్థలు ఎన్నికలు నిర్వహించాలని జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. లేని యెడల రెండున్న కోట్ల బీసీ సమాజం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపైన పోరాటం చేస్తామని హెచ్చరించారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవి కృష్ణ మాట్లాడుతూ కులగణన చేపట్టే వరకు జాజుల శ్రీనివాస్ గౌడ్ వెంట నడుస్తామని స్పష్టము చేశారు. తక్షణమే కాంగ్రెస్ సర్కార్ కులగనణ ప్రాసెస్ మొదలు పెట్టాలని కోరారు. లేని యెడ బి.ఆర్.ఓ.ఎస్., బిజెపి పార్టీలకు పట్టిన గతే కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, బిసి యువజనసంఘం రాష్ట్ర అధ్యక్షులు కనకాల శ్యామ్‌కుర్మా, బీసీ విద్యార్థి సంఘం కేంద్ర కమిటి అధ్యక్షులు విక్రమ్ గౌడ్, బీసీ మహిళ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మణి మంజరి, బీసీ కులాల జేఏసీ రాష్ట్ర నాయకులు కుందారపు గణేష్ చారి, బాలాగని బాలరాజ్ గౌడ్, సగర శేఖర్ ఎలకట్టి విజయ్ కుమార్, బోనగాని యాదగిరి గౌడ్, జనగాని శ్రీనివాస్ వరంగల్ ఉమ్మడి జిల్లా బీసీ సంఘము నాయకులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, డా॥ చిర్రరాజు గౌడ్, తాళ్లపెల్లి సురేష్, కాసగోని అశోక్ గౌడ్, అరేగంటి నాగరాజు, యాకయ్య శోభరాణి, పద్మజ, పంజల మధు, పాల్గొన్నారు.




## కేయూ పాలకమండలి సభ్యుడికి సన్మానం

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 (ప్రభాతవార్త) :



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనన్న, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ, వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ ఆధ్వర్యంలో గురువారం గౌడ హాస్టల్ నందు తెలంగాణ ఉద్యమ నేత బీసీ ఉద్యమకారుడు విద్యావేత్తను కేయూ పాలక మండలి సభ్యులుగా నియమించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం డాక్టర్ చిర్ర రాజుగౌడ్‌ను నియమించినందుకు గజమాలతో బీసీ సంక్షేమసంఘం జాతీయ నాయకులు సన్మానం చేశారు. ఈకార్యక్రమంలో ఇన్‌చార్జి అరగంటి నాగరాజు, బీసీ విద్యార్థిసంఘం గౌరవ సలహాదారుడు నాగరాజు పటేల్, గౌడసంఘం రాష్ట్ర అధ్యక్షులు బోనగాని యాదగిరి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, డాక్టర్ విజయ్, సుధాకర్, అనురామ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చిన మాటను నెరవేర్చిన ప్రభుత్వం

**-మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి**

పరకాల, జూలై 18, (ప్రభాతవార్త

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభించిందని పరకాల మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి అన్నారు. ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా గురువారం పరకాల పట్టణంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులతో కలిసి బిక్షపతి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే కర్షక ప్రభుత్వం అని రైతు సంక్షేమం కోసం నిరంతరం పోరాడుతుందని అందులోనే భాగంగా ఒకేసారి ఏక మొత్తంలో రూ. 31 వేల కోట్లతో నలబై ఏడు లక్షల మందికి రుణమాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పేదే చేస్తుందని చేసేదే చెప్పుందని ఆయన తెలిపారు. అలాగే సోనియాగాంధీ పుట్టిన రోజైన డిసెంబర్ 9వ తేదిని రుణమాఫీ కట్ ఆఫ్ తేదిగా ప్రకటించిందని తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు, రాహుల్‌గాంధీకి రైతు బాధలు తెలుసు కాబట్టి వరంగల్ సభలో రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ ప్రకటించాడని దానికి అనుగుణంగా ఇచ్చిన మాట ప్రకారం కచ్చితంగా రుణమాఫీ చేశాడన్నారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎండి రంజాన్‌అలీ, చిన్నాల గోనాథ్, ఒంటరి రామ్మూర్తి, రామచందర్, భాస్కర్‌రెడ్డి, పావుశెట్టి వెంకటేశ్వర్లు, బూర్ర రాజమౌళి, మేరుగు శ్రీశైలం, దుబాసి వెంకటస్వామి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మడికొండ శ్రీశైలం, దుబాసి వెంకటస్వామి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ, మడికొండ సంపత్, ఒంటేరు సారయ్య, పసుల రమేష్, బండి సదానందం, నల్లెల అనిల్, పట్టణ ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి, ఒంటరి శ్రావణ్, పోరాద్ల వేణు, మంద నాగరాజు, సదన్‌కుమార్, బొమ్మకంటి చంద్రమౌళి, జాఫర్ దార్న వేణుగోపాల్, దావు పరమేశ్వర్, పసుల విజయ, లక్కర వసంత, దామ రజిని, కోమల, మడికొండ లలిత, మచ్చ సుమన్, అలేటి రాజు, ఎండి. అలీ, గుట్ట రమేష్, ఏకు రవికుమార్, బొచ్చు శ్రీధర్, రాజేష్‌కుమార్, బొబ్బిలి, బాసాని సుమన్, ఆసిఫ్, రజినీకాంత్, పాలకుర్తి శ్రీను, రాజేష్, శ్రీకాంత్, ఉడుత సంపత్, నల్లెల కుమార్, బొచ్చు ఆనంతు, జెమినీ సంపత్, సాధిక్‌పాషా, బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బూత్ కమిటీ వార్డు కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఇతర అప్పుల కింద రైతురుణమాఫీ డబ్బులు జమచేయొద్దు

**-బ్యాంకర్లకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచన**

హన్మకొండజిల్లాబ్యూరో్- ప్రభాతవార్త:



రాష్ట్రంలోని రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీని అమలు చేస్తుందని, రైతుల బ్యాంకు ఖాతాల్లో రైతు రుణమాఫీ డబ్బులు జమ అయితే రైతులకు సంబంధించి ఇతర అప్పుల కింద ఎట్టి పరిస్థితుల్లోనూ రుణమాఫీ డబ్బులను తీసుకోవద్దని హన్మకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య బ్యాంకర్లకు ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రబుత్వం అమలు చేస్తున్న రైతు రుణమాఫీపై జిల్లాలోని వివిధ బ్యాంకర్లతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రవీణ్య మాట్లాడుతూ రైతుల రుణమాఫీకి సంబంధించిన ప్రభుత్వం జమ చేసే డబ్బులను ఇతర అప్పుల క్రింద బ్యాంకులు జమ చేసుకున్నట్లయితే చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో రైతులు ఎదుర్కొంటున్న ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ కార్యాకలాపాలు స్థిరంగా ఉండేలా చూడడానికి రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం పంట రుణమాఫీ-2024 పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. ఈ పథకం తెలంగాణలో భూమి కలిగి ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల వరకు పంట రుణం ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ కింద వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్‌సింగ్, లీడ్ డిస్ట్రిక్ మేనేజర్ శ్రీనివాస్, జిల్లా సహకార అధికారి నాగేశ్వర్‌రావు, ఇతర అధికారులతో పాటు వివిధ బ్యాంకులకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నర్సంపేట డిపో కండక్టర్ నిజాయితీ

ప్రభాతవార్త- బాలసముద్రం:




నర్సంపేట డిపోకు చెందిన కండక్టర్ వి.గణేష్ నర్సంపేట - వరంగల్ డ్యూటీ చేస్తుండగా వరంగల్ ప్రాంతానికి చెందిన కిషన్ అనే వ్యక్తి బస్సులో ప్రయాణిస్తూ తన పర్సును తన జేబులో నుంచి తన సీటు కింద పడిపోవటాన్ని గమనించకుండా బస్సు దిగి వెళ్లిపోయాడు. తిరిగి బస్సు బయలుదేరే సమయంలో పర్సును గమనించిన కండక్టర్ వి.గణేష్ స్టాఫ్ నెంబర్ 652787 వెంటనే ఆ పర్సును బస్టాండ్ కంట్రోలర్ శ్రీనివాస్‌కు అందించి పర్సులో ఉన్న సమాచారం ప్రకారం పర్సు పోగొట్టుకున్న బస్సులోని ప్రయాణికుడికి ఫోన్ చేసి పిలిపించి ఆ పర్సును కిషన్‌కు కంట్రోలర్ శ్రీనివాస్ ద్వారా కండక్టర్ గణేష్ అందించారు. ఆ పర్సులో 1500 నగదు, రెండు డెబిట్ కార్డ్సు, ఒక క్రెడిట్‌కార్డు, ఆధార్, పాన్, భూమికి సంబంధించిన విలువైన పేపర్లు ఉన్నాయి. తన పర్సును నిజాయితీగా అప్పచెప్పిన ఆర్టీసికి కండక్టర్ గణేష్‌కు కిషన్ కృతజ్ఞతలు తెలిపారు.

## మాజీ సర్పంచ్ దేవేందర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే

రాయపర్తి, జూలై 18 (ప్రభాతవార్త :



రాయపర్తి మండలం బుర్హాన్‌పల్లి మాజీ సర్పంచ్ సూదుల దేవేందర్ దశదిన కర్మ సందర్భంగా గురువారం జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి హాజరై దేవేందర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళలర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తప్పచేసిన వారు ఎంతటివారైనా సరే క్షమించేది లేదని, ఘటనకు పాల్పడిన వ్యక్తిని పార్టీనుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో మండల పార్టీ ముఖ్యనాయకులు, సీనియర్ నాయకులు, యూత్‌నాయకులు, మహిళ నాయకులు, గ్రామనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పీజీ అయిపోయిన విద్యార్థులు హాస్టల్ ఖాళీ చేయాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 18 (ప్రభాతవార్త :

కేయూ పీజీ రెండవ సంవత్సరం పరీక్షలు ముగిసిన విద్యార్థులు జూలై 20వ తేదీ లోపు హాస్టల్ ఖాళీ చేసి గదుల తాళాలు కేరటేకర్‌ను అప్పగించాల్సిందిగా యూనివర్శిటీ హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ ఎల్‌పి. రాజ్‌కుమార్ సర్క్యులర్‌ను గురువారం విడుదల చేశారు. సర్క్యులర్ పాటించని వారి గదులకు తాళాలు వేయడం జరుగుతుందని, ఆ తరువాత పరిణామాలకు సిబ్బంది బాధ్యత వహించరని సర్క్యులర్‌లో పేర్కొన్నారు.

# ఉపాధ్యాయుల కృషితోనే పేద పిల్లల అభ్యున్నతి

**టీచర్లకు పదోన్నతులు రావడం సంతోషకరం**

**నిబద్ధతకు నిలువుటద్దం రాందేవ్, జనగాం బాను**

**జిల్లాలో కలాం ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్**

**ఎంపీడీఓ రాజు, ఎంఈఓ సామల శ్రీనివాస్**

**కలాం ఫౌండేషన్ అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్**



*వెంకటాపూర్, జూలై 18, ప్రభాతవార్త :*

ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయు కృషి ఫలితంగా నమోదు శాతం పెరుతుందని వెంకటాపూర్ జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్ అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట ప్రాథమిక పాఠశాలలో గురువారం సాయంత్రం బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులతో పాటు జడ్పీటీసీ గై రుద్రమ దేవి అశోక్, ఎంపీటీసీ పత్రి లక్ష్మి దశరథం, ఎంపీడీఓ రాజు, ఎంఈఓ సామల శ్రీనివాస్‌లను ప్రధానోపాధ్యాయులు సూత్రాల రవిందర్, కలాం ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, టిటియు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండీ. సర్వర్ అహ్మద్‌ల ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ గై రుద్రమదేవి అశోక్ తో పాటు ఎంపీడీఓ రాజు, ఎంఈఓ సామల శ్రీనివాస్, పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, లక్ష్మీదేవిపేట స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాష్టర్ చంద్రశేఖర్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదోన్నతి, బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు గుగులోతు రాందేవ్, జనగాం బాను, యాసం విక్రం లను ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధత కలిగిన వారని, ఎంతో మంది విద్యార్థులను ఉత్తములుగ తీర్చిదిద్దారని పేర్కొన్నారు. బదిలీలు అనేవి సహజమని, అయితే పదోన్నతులు పొందడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఎంపీడీఓ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు నిరుపేదలని వారికి మంచి విద్యను అందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. పాఠశాలలో ఏమైనా అవసరముంటే తాను తీర్చడానికి సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు. పాఠశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమంలో పండ్ల మొక్కలు పెంచాలని సూచించారు. ఎంఈఓ సామల శ్రీనివాస్ మాట్లాడుతూ పదేళ్ల పాటు పనిచేసిన గుగులోతు రాందేవ్, బాను, గాయత్రి, యాసం విక్రంలు వృత్తిపట్ల ఎంతో అంకితభావం కలిగిన వారని తెలిపారు. విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి వారికి మంచి విద్యా బుద్ధులు నేర్పించి వారికి మంచి భవిష్యత్తును అందించారని ఆయన వారి సేవలను కొనియాడారు. ఈ సమావేశంలో మేడారం ట్రస్టు మాజీ డైరెక్టర్ తండ రమేష్, విఓ చైర్మన్ పంజబోయిన స్వరూప, ఉపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం, ఓదెల వేణుగోపాల్, సాంబయ్య, సుధాకర్, శ్రీనివాస్, రామక్రిష్ణ, దీప్తి, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు. కాగా పీఆర్టీయు జిల్లా అధ్యక్షులు వేం యాకూబ్ రెడ్డి, మండల అధ్యక్షులు కోకిల శ్రీరంగం, ప్రధాన కార్యదర్శి అడిచర్ల రాజయ్య, రాష్ట్ర నాయకులు పెండ్యాల సలేంద్రం, ఓదెలు వేణుగోపాల్ లు బదిలీపై వెళ్లి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.

# ములుగులో ఘనంగా రుణమాఫీ సంబరాలు

**రేవంత్ రెడ్డికి, సీతక్కకు చిత్రపటాలకు పాలాభిషేకం**

**రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రధాన లక్ష్యం**

**హరీష్ రావు రాజీనామ చేయడానికి సిద్ధంగా ఉండాలి**

**కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



*ములుగు, జూలై 18, ప్రభాతవార్త :*

రైతు రుణమాఫీని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఆధ్వర్యంలో ములుగు లో రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం సంబరాలు జరుపుకున్నారు. ప్రేమ్ నగర్ గట్టమ్మ తల్లి వద్ద నుండి ములుగు గాంధీ పార్క్ వద్దకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కలు రైతులకు రుణమాఫీని అమలు చేయగా వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ పైడాకుల అశోక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు పక్షపాతని, అనాదిగా రైతుల శ్రేయస్సు కోసం సంక్షేమం కోసం పాటుపడ్డ చరిత్ర కాంగ్రెస్ పార్టీదని అన్నారు. తెలంగాణలో జలయజ్ఞం పేరుతో ప్రాజెక్టులు నిర్మించారని, కాంగ్రెస్ పార్టీ వైఎస్సార్ పాలనలో రైతుల కళ్లలో ఆనందం చూడాలన్నదే లక్ష్యంగా ఉండేదని, అదే తరహాలో రాహుల్ గాంధీ సూచన మేరకు తెలంగాణ రాష్ట్రంలో సుఖవంతమైన పాలన కొనసాగుతుందని పైడాకుల అశోక్ తెలిపారు. రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ తో పాటు రైతులు పండించిన పంటలకు గిట్టబాటు ధర కల్పించాలని, మార్కెటింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రణాళిక రూపొందిస్తున్నారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మల్లాడి రాంరెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, ములుగు టౌన్ ప్రసిడెంట్ చింతనిప్పుల బిక్షపతి, కన్నాయిగూడెం జడ్పీటీసీ కరం చంద్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# సీపిఎం ఆధ్వర్యంలో ఐటిడిఏ ఎదుట ధర్నా

**గుడిసెలు వేసుకున్న పేదవారికి హక్కు పత్రాలు కల్పించాలి**

**విద్యుత్, మంచినీటి సౌకర్యం వెంటనే కల్పించాలి**

**మాజీ ఎంపి మిడియం బాబురావు**

*ఏటూర్‌నాగారం, జూలై 18, ప్రభాతవార్త :*

సిపిఎం వాజేడు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని వై జంక్షన్ నుండి ఐటిడిఏ వరకు

పూసూరు గుడిసె వాసులు ర్యాలీ నిర్వహించి అనంతరం ఐటిడిఏ ఎదుట ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎక్స్ ఎంపి మిడియం బాబురావు హాజరై మాట్లాడుతూ వాజేడు మండలంలోని పూసూరు రెవెన్యూ గ్రామంలో సర్వే నెంబర్ 11లో వాజేడు మండలంలోని రుపేద గిరిజనులు 2023 నుండి గుడిసెలు వేసుకొని జీవనం సాగిస్తున్నారని, వీరిందరూ భూమి లేని పేదలను, గోదావరి తీర ప్రాంతం అయినందు వల్ల గోదావరి వరదలు వచ్చినప్పుడల్లా గోదావరి ముంపు నుండి పునరావాస కేంద్రాలకు వెళ్తూ 2023 లో ఇక్కడ గుడిసెలు నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాక ముందు గుడిసె వాసులకు హక్కు పత్రాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చి గెలిచిన తరువాత గుడిసెలు కూల్చే పనులు మొదలు పెట్టారని, వరంగల్, మహబూబాబాద్‌లో కూడా పేదల గుడిసెలు కూల్చారని, వాజేడు మండల కేంద్రంలో కూడా గుడిసెలు కూల్చేందుకు డోజర్లు తీసుకొస్తే గుడిసెల వాసులు ప్రతిఘటించారని ఆయన గుర్తు చేశారు. ఇకనైనా ప్రభుత్వం ఆదివాసీలు వేసుకున్న గుడిసెలకు హక్కు పత్రాలు ఇచ్చి విద్యుత్, మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. హక్కు పత్రాలు ఇచ్చి సౌకర్యాలు కల్పించేంత వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. అనంతరం ఐటిడిఏ ఏపివో వసంతరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయాన్ని పీవో దృష్టికి తీసుకెళ్లగా ఇకపై న్యాయం జరిగే విధంగా చూస్తానని పీవో చిత్రా మిశ్రా హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమం లో సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు భీరెడ్డి సాంబశివ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు దావూద్, వాజేడు మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, పెదం రమాదేవి, దుగ్గి చిరంజీవి, జజ్జరి దామోదర్, బచ్చల కృష్ణబాబు, బచ్చల సౌమ్య, గుగ్గిల దేవయ్య, సోలెం ముత్తయ్య, పూనెం కృష్ణబాబు, శాంత కుమారి, పాయం కుమారి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.




# ములుగు వార్త

## షరతులు లేకుండా రూ.2 లక్షలు రుణమాఫీ చేయాలి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం**

*ములుగు, జూలై 18, ప్రభాతవార్త :*



బిజెపి ములుగు జిల్లా కార్యవర్గ సమావేశం ములుగు కేంద్రంలోని రాయల్ ప్లాజా కన్వెన్షన్ హాల్ లో గురువారం బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు సిరికొండ బలరాం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా గోమాస శ్రీనివాస్ పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి పాల్గొనగా, బిజెపి జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం మాట్లాడుతూ ములుగు జిల్లా ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీ 6 గ్యారెంటీలో భాగంగా అమలు చేయాలని రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు లేకుండా ఎన్నికల వాగ్ధానం ప్రకారం రుణమాఫీ చేసి వానా కాలం పంట పెట్టుబడి సాయం ఇంత వరకు ఇవ్వలేదని విద్యార్థులకు, నిరుద్యోగులకు ఎలాంటి జాబ్ క్యాలెండర్ లేక విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ తమ కుర్చీ కాపాడుకునే ప్రయత్నం లో మాత్రమే ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజా పాలన గాలికి వదిలేసిందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వాన్ని ఎండగడుతూ ప్రజల పక్షాన పోరాటాలకు బిజెపి కార్యకర్తలు సిద్ధం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీర సీతారాం నాయక్, చింతలపూడి భాస్కర్ రెడ్డి, కొత్త సురేందర్, తక్కల్లపల్లి దేవెందర్ రావు, కొత్త దశరథం, అల్లె శోభన్, నగరపు రమేష్, శ్రీలమంతుల రవీంద్రాచారి, నరేష్, మహేందర్, యాదగిరి గౌడ్, భూక్య రాజు నాయక్, భూక్య జవహర్ లాల్, అడప బిక్షపతి, జినుకల క్రిష్ణాకర్ రావు, శివగాని స్వప్న, రమాదేవి, ఒద్రా గుగులోతు స్వరూప, విజయలక్ష్మీ, రవి రెడ్డి, రాయంచు నాగరాజు, శ్రీనివాస్, పాషా, జాడి వెంకట్, ఉత్తం కుమార్, గాదం కుమార్, పైడాకుల మల్లేశ్, మల్లెల రాంబాబు, పల్నాటి సతీష్, రాజశేఖర్, కిశోర్, రఘురాం, సీనియర్ నాయకులు పల్ల బుచ్చయ్య, జాడి రామరాజు, తిరుపతి రెడ్డి, జనార్ధన్, వెంకన్న, సుధాకర్ రెడ్డి, సత్యనారాయణ, మహేందర్, కిరణ్, రవి, శ్రీహరి, హేమాద్రి, వాసుదేవా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కుటుంబ రావు, చిన్నా, రాజ్ కుమార్, శ్రీనివాస్, రాంకీ, రాకేశ్, మహేశ్, ప్రవీణ్, సిద్దు, ఫణీందర్, తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సమావేశంలో పలు తీర్మాణాలు చేశారు. షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, విద్యార్థులకు ఇచ్చిన యువ వికాసం అమలు చేయాలని, క్షీణించిన శాంతి భద్రతలు, ధరణి ప్రక్షాళన చేయాలని, బూరుగుపేట చెరువును పునరుద్ధరణ చేయాలని, ఆయుష్మాన్ భారత్, పునాది పడని ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై అమలు చేయాలని తీర్మాణాలు చేశారు.

# రుణమాఫీ చారిత్రాత్మకం

### ములుగు జిల్లా కాంగ్రెస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి విక్రాంత్

**వాజేడు, జూలై 18, ప్రభాతవార్త:** రుణమాఫీ చారిత్రాత్మకమని ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కాకర్లపూడి విక్రాంత్ అన్నారు. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏక కాల రుణమాఫీని ప్రకటించి రుణ మాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఇందులో భాగంగా ధర్మారం గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన అనంతరం విక్రాంత్ మాట్లాడుతూ దేశ చరిత్రలోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏక కాలంలో రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. గతంలో వైఎస్. రాజశేఖం రెడ్డి ముఖ్యమంత్రి హయాంలో రుణ మాఫీ ప్రకటించడంతో రైతులు లబ్ది పొందారని, అదే తరహాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ. 2 లక్షలు రుణమాఫీ చేస్తామని అన్న మాటను నిలుపుకుంటూ ప్రభుత్వం ఏర్పడిన ఏడునెలలలోపే రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని మరొకసారి రుజువైందని అయన అన్నారు. ఆరు గ్యారెంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ, ఉచిత కరెంటు అనే సంక్షేమ



కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందన్నారు. గత ప్రభుత్వంలో రుణ మాఫీ ప్రకటించినప్పటికీ దశలవారిగా రుణమాఫీ చేయడం ద్వారా అనేక మంది రైతులు నష్టపోయారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో రైతులకు పెద్ద పీట వేస్తూ రుణ మాఫీ చేయడం ద్వారా ఖరీప్‌లో మళ్లీ రుణాలు తీసుకునే అవకాశం రైతులకు కలిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తల్లడి ఆదినారాయణ, చెన్నం యల్లయ్య, కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు రాణిమేకల రాంబాబు, కట్ల నర్సింహాచారి, దనిశెట్టి రాంబాబు, కాలేశ్వరపు సర్వేశ్వరరావు, పశువుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*ఖానాపురం, జూలై 18, ప్రభాతవార్త*



ప్రజలు వర్షాకాలంలో వ్యాపించే సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలని మెడికల్ ఆఫీసర్ డా.జ్యోతి అన్నారు. గురువారం మండలంలోని బుదరావుపేట, రంగాపూర్, మంగళవారిపేట గ్రామాల్లో వైద్య శిబరాలను ఏర్పాటు చేసారు. బురావుపేట మోడల్ స్కూల్లో ఏర్పాటు చేసిన హెల్త్ క్యాంపులో ఆమె పిల్లలకు వైద్య పరీక్షలు చేశారు. సీజనల్ వ్యాదులైన మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, ఫైలేరియా, మెదడువాపు, మొదలగు వ్యాదులు దోమల ద్వారా వస్తాయని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని చుట్టుపక్కల దోమలు పెరగకుండా చూడాలని,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.సతీష్, హెల్త్ సూపర్‌వైజర్ రామలింగయ్య, హెల్త్ అసిస్టెంట్ భాస్కర్, జ్యోతి, ఆశాలు జ్యోతి, భవాని, కళాశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మంగళవారిపేట గ్రామంలో హెల్త్ క్యాంపులో బీపీ షుగర్ పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో కనకలక్ష్మి, వినోద్, ఆశాలు పాల్గొన్నారు. అట్లాగే రంగాపూర్ గ్రామంలో డాక్టర్ కల్పన ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రజిత, ఆశా వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

*ఖానాపురం, జులై 18, ప్రభాతవార్త*

యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సిఐ రాజగోపాల్ అన్నారు. గురువారం బుదరావుపేటలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఎస్ఐ సిహెచ్ రఘుపతి నిర్వహించిన సైబర్ క్రైమ్ మాదకద్రవ్యాల వ్యసనం నిర్మూలన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల వ్యసనంపై అవగాహన కలిగి ఉండాలని పేర్కొన్నారు. యుక్త వయసులోని విద్యార్థినీ విద్యార్థులు ప్రోతసహించే అంశాలైన తెలియని అంతర్జాల లింకులు ఓపెన్ చేకుండా ఉండాలని, వివిధ అప్లికేషన్లను అనవసరంగా ఇన్‌స్టాల్ చేయకూడదని ఓటీపీలను ఇతరులకు అనవసరంగా తెలియజేయకూడదని సూచనలు ఇచ్చారు. చిన్న పిల్లలు వివిధ ఆటలకు సంబంధించిన యాప్‌లను వాడకూడదని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ బాధితులు తక్షణమే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించి పోలీసులకు




తెలియజేయాలన్నారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు ఆకర్షితులు కాకూడదని, వాటికి బానిసలు కాకుండా విచక్షణ జ్ఞానంతో మసులు కోవాలని సూచనలు ఇచ్చారు. అమ్మాయిలు, పీవోసీఎస్‌వోపైన అవగాహన కలిగి ఉండాలని, మరింత తెలియని వ్యక్తుల ఆకర్షిత చర్యలకు లొంగిపోయి జీవితాలను నిర్వీర్యం చేసుకోకూడదని తెలియజేశారు.

## ముదిరాజ్‌లకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

*నెక్కొండ, జులై 18, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు తోట సాంబయ్య అన్నారు. గురువారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర డైరెక్టర్ బండ ప్రకాష్ ఆదేశానుసారం మండల కేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేరుకుపోయిన ముదిరాజ్‌ల సమస్యలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యకార శ్రామిక సహకార సంఘం జిల్లా చీఫ్ ప్రమోటర్ సొప్పరి సోమయ్య, జిల్లా మహాసభ అధ్యక్షులు పొన్నం మొగిళి, జిల్లా మహిళా అధ్యక్షురాలు గోనెల పద్మ జిల్లా యువత పూల అమర్, నెక్కొండ మండల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొన్నారు.

## డబ్బులు ఇప్పించమంటూ పోలీసులకు వినతి

*నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త*

భూమి కొనుగోలు చేసిన విషయంలో ఓ డాక్టర్ నుంచి డబ్బులు ఇప్పించాలంటూ సంగెపు నరేష్ అనే బాధితుడు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. పట్టణానికి చెందిన ప్రభుత్వ వైద్యురాలు మోతె నవతకు తాను భూమిని విక్రయించానని అట్టి భూమికి సంబందించిన డబ్బులలో చివరగా రిజిస్ట్రేషన్ సమయంలో ఇవ్వాల్సిన రూపాయలు ఐదు లక్షలకు చెక్కు ఇచ్చానని అట్టి చెక్కును బ్యాంకులో జమ చేయగా సంబంధిత డాక్టర్ సంతకం సరిగా లేనందున చెక్కు బౌన్స్ చేశారన్నారు. ఈ విషయమై సంబంధిత డాక్టర్‌ను డబ్బులు ఇవ్వమని అడుగగా ఏం చేసుకుంటావో చేసుకో, దిక్కున్నచోట చెప్పుకో అని డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారన్నారు. ఇట్టి విషయమై డాక్టర్‌పై స్థానిక పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాధితుడు నరేష్ తెలిపారు.

## జయముఖి అసోసియేట్ ప్రొఫెసర్ గోళమారి జోస్ మేరికి డాక్టరేట్

**చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త** జయముఖి ఇంజనీరింగ్ కళాశాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో పని చేస్తున్న అసోసియేట్ ప్రొఫెసర్ గోళమారి జోస్ మేరి 16-07-2024 మంగళవారం డాక్టరేట్ అందుకున్నారు.కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ విభాగంలో బయోమెడికల్ డాక్యుమెంట్ సెట్‌లపై సమర్థవంతమైన జెస్ కెమికల్ డీసీస్ మరియు ఐసిడి ఆధారిత కీ ఫార్స్ ఎక్స్‌ట్రాక్షస్ మరియు వర్గీకరణ ఫ్రేమ్‌వర్క్ అంశంపై అమె సమర్పించిన సిద్దాంత గ్రంథానికి కోనేరు లక్ష్మయ్య(కెఎల్) విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ వచ్చిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి తెలిపి జోస్ మేరిని అభినందించారు.కోనేరు లక్ష్మయ్య(కెఎల్) విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీర్ విభాగానికి చెందిన ప్రొఫెసర్ డి.హరిత పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేశారని కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపి డాక్టరేట్ పొందిన జోస్ మేరిని కళాశాల యాజమాన్యం అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.జానకి, కళాశాల యాజమాన్యం చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొని జోస్ మేరిని అభినందించారు.

ఏటూరునాగారం వార్త

మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## మండలంలో భారీ వర్షం

ప్రభాతవార్త కన్నాయిగూడెం

బుధవారం కన్నాయిగూడం మండలంలో భారి వర్షం కురిసింది.దీంతో మండలంలోని వాగులు,వంకలు పొంగి పొర్లుతున్నాయి.ఏటూరు,కంతనపల్లి మధ్య వాగు పెద్ద ఎత్తున రావడం వలన ఏటూర్‌నాగారం నుండి కన్నాయిగూడెం వచ్చె ప్రయాణికులకు తీవ్ర అంతరాయం కలిగింది.అలాగే భారి వర్ష ప్రభావం వలన ఐలాపూర్,కంతనపల్లి,గ్రామ ప్రజలకు వాగులు,రావడం అదేవిధంగా రహదారి లేక పోవడం వలన రెండు గ్రామలప్రజలు ప్రయాణించడంలో తీవ్ర ఇబ్బందులు ఏదుర్కొన్నారు.అలాగే భారి వర్షాల కారణంగా గోదావరి ఉధృతి పెరిగి వరదలు వచ్చె అవకాశం ఉంది.

**...పలు గ్రామల్లో ఇండ్లలోకి చేరినా వర్షం నీరు**

భారి వర్షాల వలన మండలంలో పలు గ్రామల్లో ఇండ్లులోనికి వర్షపు వచ్చి చేరడం వలన లోతట్టు ప్రాంతల వారు తీవ్ర ఇబ్బంది పడ్డారు. బుట్టాయిగూడెం,కన్నాయిగూడెం,గుర్రేవుల, ప్రజలు ఇండ్లలోనికి వర్షపు నీరు చేరి ఇబ్బందులు పడ్డారు. అలాగె ముప్పనపల్లి గ్రామంలో సైడు కాలువలు మరమత్తులకు లోనైనందునా అదే గ్రామనికి చెందినా నరేడ్ల రామచంద్రు అనే వృధ్దుని గృహంలోకి వర్షపు నీరు వచ్చిచేరడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు,అధికారులేవారు అతని సమస్యను పట్టించుకోకపొవడంతో రామచంద్రు వృద్ధా దంపతులు మీడియాతో తన భాధను చెప్పుకున్నారు.

## పెరుగుతున్న గోదావరి

*వాజేడు, జూలై 18, ప్రభాతవార్త:*



గత రెండు రోజులుగా ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. మహారాష్ట్ర, చత్తీష్‌ఘడ్‌ల నుండి నీరు చేరడంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. పూసూరు బ్రిడ్జి వద్ద గోదావరి ఉధృతి తీవ్రంగా ఉండటంతో అధికారులు లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేశారు.

## వైద్యంపై నిర్లక్ష్యం చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలి

### –జిల్లా కలెక్టర్‌కు బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు

**భూపాలపల్లి రూరల్, జూలై 18, ప్రభాతవార్త** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని వంద పడకల హాస్పిటల్‌లో సాగి స్వరూప భూపాలపల్లి మండలం కొంపల్లి గ్రామ నివాసి ఓ ప్రమాదంలో గాయపడిన వంద పడకల హాస్పిటల్ లో చేరితే ఐదు రోజులు హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేస్తూ కాలయాపన చేసి తన వైద్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రాణాపాయ స్థితికి చేరుకున్న తర్వాత కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకెళ్లాక అక్కడ ఎక్రే స్కానింగ్ చేసి నాలుగు పక్క బొక్కలు విరిగి బ్లడ్ బ్లీడింగ్ ఐ ఇన్ఫెక్షన్ అయిందని డాక్టర్లు తెలిపారని సాగి స్వరూప తమ్ముడు పిప్పాల రాజేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిపై సమగ్ర విచారణ జరిపించాలని నిర్లక్ష్యం చేసిన డాక్టర్లపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మకు గురువారం బాధితురాలు బంధువులు ఫిర్యాదు చేశారు.

# మాట ఇచ్చినం, నిలబెట్టుకున్నాం

**-రుణ మాఫీ చరిత్రాత్మక నిర్ణయం**
**-రైతు పక్షపాతి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు**
**-రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం ప్రజా పాలన...**

*మహాముత్తారం, జూలై 18, ప్రభాతవార్త*

మహాముత్తారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడ పక్కల సదవలి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ ప్రకటించిన సందర్భంగా రైతులందరితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి మరియు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి, పాలాభిషేకం చేయడం జరిగింది. బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ప్రజానీకానికి ప్రస్తుత ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రివర్యులు, తెలంగాణ రాష్ట్ర మేనిఫెస్టో కమిటీ చైర్మన్ గా దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రస్తుత రాష్ట్ర సిఎంపిసిసి అధ్యక్షులుగా రేవంత్ రెడ్డి వరంగల్ డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ సమక్షంలో తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని మాట ఇవ్వడం జరిగిందని అన్నారు. మాటకు కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు శ్రీధర్ బాబు మరియు తుమ్మల నాగేశ్వరరావు గురువారం నాలుగు గంటలకు మొదటగా లక్ష రూపాయలు వరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని అన్నారు. భారతదేశంలోనే ఒకే సారి రుణమాఫీ చేయడం, ఇది ఒక చారిత్రాత్మక నిర్ణయమని, ఆగస్టు 15



లోగా రెండు లక్షల రుణమాఫీ జరుగుతుందని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని అన్నారు. రైతులు ఆర్థికంగా ఎదగాలని ఆనాడు మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు ఉండి రైతు కష్టాలు తెలిసిన వ్యక్తిగా మేనిఫెస్టోలో రెండు లక్షల వరకు రుణమాఫీ అంశాన్ని పొందుపరచాలని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్న కూడా ఇచ్చిన మాట కోసం రెండు లక్షల రుణమాఫీ చేయడం జరిగింది అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం అని రైతులు మా మీద పెట్టిన నమ్మకాన్ని నిలబెట్టుకున్నామని అన్నారు. రైతే రాజు చేయాలనేదే మా లక్ష్యం అని అన్నారు. రానున్న రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు చేరేలా కృషి చేస్తామని అన్నారు. ఈ ప్రాంత రైతులందరి తరుపున ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మహిళ నాయకురాలు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిన ప్రకారం రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకున్నాం

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*పరకాల, జూలై 18, ప్రభాతవార్త*

ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టాదారు పాసుపుస్తకాలు గల రైతులందరికీ వ్యవసాయ రుణాలు మాఫీ చేస్తున్నారని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి రైతు రుణమాఫీ హామీని నిలబెట్టుకున్నదని ప్రతీ ఇంటికి వెళ్లి ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఏకకాలంలో లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేయబోతున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ గురువారం ఆత్మకూరు మండలంలోని హౌస్ బుజుర్గ్‌లో ఎడ్ల బండి ఎక్కి ఎమ్మెల్యే నడిపారు.అనంతరం హౌస్ బుజుర్గ్ గ్రామం నుండి ఎమ్మెల్యే స్వయంగా బైక్ నడుపుతూ కటాక్షపూర్, నీరుకుల్లా, పెంచికల పేట, కామారం, పెద్దాపురం, లింగమడుగు పల్లి, అక్కంపేట, నాగయ్యపల్లి, ఆగ్రంపాడ్ మీదుగా ఆత్మకూరు వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు.ఆత్మకూరు మండల కేంద్రంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే మహాలక్ష్మి పథకం క్రింద మహిళలకు ఉచితంగా బస్ ప్రయాణ సౌకర్యం, 5లక్షల నుండి 10 లక్షల వరకు ఆరోగ్య శ్రీ పథకం అమలు,ప్రతి ఇంటికి 200 యూనిట్ల కరెంటు ఫ్రీ, మహిళలకు 500లకే గ్యాస్ సిలిండర్,పేదలకు 5లక్షల రూపాయల ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించిందని అన్నారు.ప్రతి రైతుకు రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,వ్యవసాయ విధానంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు.రైతన్నలను ఆదుకున్న పార్టీ ఏదైనా ఉంటే అది కాంగ్రెస్ పార్టీయేనని,వరంగల్ డిక్లరేషన్‌లో రాహుల్ గాంధీ ప్రకటించిన విధంగా రూ.2లక్షల రుణమాణమాఫీ నేటి నుండి చేయబోతున్నామని అందుకు





31వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని తెలిపారు.ఆగస్టు 15లోగా రైతు రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని,కానీ అంతకంటే నెలరోజుల ముందే ఇచ్చిన హామీని నిలబెట్టుకుని నేడు రూ.లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసి 7వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని అన్నారు.మూడు విడతల్లో రైతు రుణమాఫీ చేయబోతున్నామని నేడు లక్ష నెలాఖరులోపు లక్షన్నర, ఆగస్టు 15లోపు రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ చేస్తున్నామని అన్నారు.ఏకకాలంలో రైతు రుణమాఫీ చేయడం ద్వారా ఈ దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు.గత ప్రభుత్వ నిర్వాహకం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం అయ్యిందని ఆర్థిక ఇబ్బందులు ఉన్న ఏకకాలంలో రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనం అని అన్నారు.తు రుణమాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా చేస్తానని సవాల్ విసిరాడని దమ్ముంటే సవాల్‌ను స్వీకరించి రాజీనామా చేయాలని లేకుంటే అసెంబ్లీ ముందు గాంధీ విగ్రహం ముందు ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని కుంటి చాకులతో తప్పించుకోవాలని చూస్తే ప్రజలు బుద్ధిచెపుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**-జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మధుసూదన్**

*కాటారం, జూలై 18, ప్రభాతవార్త*



కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరియు ఆరోగ్య కేంద్రము పరిధిలో గల శంకరంపల్లి గ్రామ పంచాయతీలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ మధుసూదన్ గురువారం సందర్శించారు. ఆసుపత్రిలో రోగులతో మాట్లాడి అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ముందు జాగ్రత్తగా జ్వరాలు ప్రబల కుండా హెల్త్ క్యాంపు నిర్వహించాలని, ఆదేశించారు. అలాగే డెంగీ, మలేరియా జ్వరాలు ప్రబలకుండా ప్రతి శుక్రవారం మరియు మంగళవారం డ్రై డే పాటించాలని, ఇంటి చుట్టు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని తెలియజేశారు. వైద్య సిబ్బంది ఇంటింటా తిరిగి ఫీవర్ సర్వే చేశారు. మరియు దోమ లార్వా ఉన్న నీటి నిల్వలను గుర్తించి లార్వా నివారణ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంతెన మౌనిక, ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్ గీత, హెల్త్ అసిస్టెంట్ సమ్మయ్య, ఆశాలు, స్వరూప, పార్వతి, సుజాతలు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అనధికారిక లేఔట్ తొలగింపు

**అక్రమ లే ఔట్ హద్దురాళ్లు తొలగించిన బల్దియా**

*పోచమ్మ మైదాన్, జూలై 18, ప్రభాతవార్త*



బల్దియా పరిధి 15వ డివిజన్ పరిధి మొగిలి చర్ల ప్రాంత సర్వేనెంబర్ 178/2సి, 179/సిలో మూడు ఎకరాల విస్తీర్ణంలో అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన లేఔట్‌ను టౌన్ ప్లానింగ్ సిబ్బంది డిఆర్ఎఫ్ బృందం వారి సహకారంతో తొలగించినట్టు ఎసిపి ఖలీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లేఔట్ పేరు మీద జిడబ్ల్యుఎంసి నఉంచి గాని, కుడానుంచి గాని ఎలాంటి అనుమతులు పొందకుండా అనధికారికగా హద్దు రాళ్లు ఏర్పాటు చేసి మూడు ఎకరాల భూమిని ప్లాట్లుగా మార్చడం జరిగిందని, ఈ నిర్మాణంపై ఫిర్యాదు అందిన నేపథ్యంలో బల్దియా కమిషనర్, సిటి ప్లానర్ వెంకన్న ఆదేశాల మేరకు గురువారం తొలగించడం జరిగిందని ఎసిపి తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిబిఓ ఖాజా షరీఫ్, చైన్‌మెన్ ప్రశాంత్, డిఆర్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడ్డగోలుగా ఆశ్రమ స్కూళ్లలలో పనులు ....?

**చెక్ పోస్టుల పనుల నిరుపయోగమేనా ....?**
**అడ్డగోలు పనులతో కోట్ల నిధులు వృథా**
**పనులవైపు ఏ మాత్రం పట్టించుకొని ఐటిడిప అధికారులు**
**తాడ్వాయి మండలంలోని ఆశ్రమ స్కూళ్లలో నిరుపయోగంగా మారిన పనులు**
**నిధులు లేమితో కాంట్రాక్టర్ వదిలేశాడా అనే సందేహాలు**

*మేడారం, జూలై 18, ప్రభాతవార్త:*

ఏజెన్సీలోని ఆశ్రమ స్కూల్స్‌లో చదివే విద్యార్థులకు రక్షణ కోసం చేపట్టిన పనులు అభివృద్ధి లేకుండా పోడాయి. పాఠశాల నిర్వాహకుల అనుమతి లేకుండా విద్యార్థులు బయలకు పోతున్నారు. ఈ విషయం పలు దఫాలుగా ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ దృష్టికి వెళ్లింది. అన్ని పాఠశాలలో చెక్ పోస్టులు ఏర్పాటు చేయాలని ఆదే శించారు. ఈ క్రమంలో ఐటిడిప ఇంజనీరింగ్ అధికారులు



వారికి తెలిసిన వ్యక్తులకు కాంట్రాక్ట్ పనులు అప్పగించారు.నిర్మించే చెక్ పోస్టులకు రెండు గదులు నిర్మించారు. ఒక్కొక్క ఆశ్రమ స్కూళ్లలో నిర్మించే చెక్ పోస్టులకు రూ. 15 లక్షలు చొప్పున వెచ్చిం చారు. ఈ పనులు ప్రారంభించి ఏడాది కాలం కావొస్తుంది. తాడ్వా యిలోని ఆశ్రమ స్కూల్, చిన్న బోయినపల్లిలోని ఆశ్రమస్కూల్, కొడిసెల స్కూల్‌లో ఈ పనులు చేపట్టారు. పనులు పరోగతిలోకి రాకుండా పోయాయి. పనుల పేరుతో కోట్ల రూపాయలు దుర్వినియోగం చేశారు. ఇప్పటికి కూడా పనులపై కాంట్రాక్టర్ కన్నెత్తి చూడలేదు. మొదటిగా తాడ్వాయి మండలంలోని కొన్ని స్కూల్స్‌లో చెక్‌పోస్టు పనులు ఉపయోగపడితే మిగతా 23 హైస్కూళ్లలో పనులు ప్రారంభించవచ్చని ఐటిడిప అధికారులు నిర్ణయించారు. కానీ ఆశ్రమ స్కూళ్లలోని పనులు ప్రారంభదశలోనే ఆటంకమేర్పడింది. అంతే కాకుండా ఈ చెక్ పోస్టులలో ఇద్దరి వంతున భద్రత సిబ్బంది, సెక్యూరిటీ గార్డులను నియమించి ఒక్కొక్కరికి రూ. 9 వేల చొప్పున జీతాలు చెల్లించే విధంగా నిర్ణయించారు. కానీ ఐటిడిప అధికారులు మాత్రం ఈ పనులను పట్టించు కోలేదు. అసంపూర్తిగా నిలిచిన పనులు నిరుపయోగంగా మారాయి.



# రైతు రుణమాఫీ అమలుకు పకడ్బందీ చర్యలు

## వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా రైతులకు ఇబ్బంది లేకుండా, జిల్లా కేంద్రం, అన్ని బ్యాంకులలో హెల్ప్ డెస్క్ ఏర్పాట్లు

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 18, ప్రభాతవార్త :*

ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రైతు రుణమాఫీ కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించుటకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో వ్యవసాయ, సహకార, సంబంధిత అధికారులు బ్యాంకర్స్ లతో రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలపై తీసుకోవలసిన చర్యలు గురించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 26 వేల 396 మంది రైతులకు రూ. 134 కోట్ల 20 లక్షలు మొదటి విడతగా రైతుల రుణ ఖాతాల్లో జమ అవుతున్నాయని అన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు, తేది 12 డిసెంబర్ 2018 లేదా ఆతరువాత మంజూరయిన లేక రెన్యువల్ అయిన రుణాలకు 09 డిసెంబర్ 2023 తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని మొదటి విడత 1 లక్ష వరకు రెండవ విడతలో 1లక్ష 50 వేల వరకు మూడవ విడతలో 2 లక్షల వరకు దశలవారీగా రుణమాఫీ కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారుల జాబితాను అన్ని మండల ప్రజా పరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహసిల్దార్ కార్యాలయాలలో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని బ్యాంకులు, సహకార శాఖ బ్యాంకులు, సహకార శాఖ సొసైటీల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాలలో రుణమాఫీ సొమ్ము జమవుతుదని, ప్రతి బ్యాంకుకు



ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ రైతు రుణమాఫీ (పథకం) కార్యక్రమంలో ఏమైన సమస్యలు ఉంటే ప్రత్యేక హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 3434, మొబైల్ నెంబర్ 9154252936 ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులు ఉదయం 8 గం॥ల నుండి సాయంత్రం 8 గంటల వరకు ఈ నెంబర్లో సంప్రదించి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ రైతు రుణమాఫీ కోసం వచ్చే రైతులకు పూర్తిగా సహకరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు సమన్వయంతో ఏర్పాటు చేసు కోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉషా దయాళ్, లీడ్ బ్యాంక్ మేనేజర్ హెచ్. రాజు, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ బ్యాంక్ మేనేజర్ సత్యం, వరంగల్ కోఆపరేటివ్ బ్యాంక్ సీఈవో వజీర్ సుల్తాన్, జిల్లా కోఆపరేటివ్ అధికారి సంజీవరెడ్డి, కెనరా బ్యాంక్ మేనేజర్ మాధవి మరియు జిల్లానోడల్ అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

# ముంపు ముప్పుపై అలెర్ట్‌గా ఉండండి

**మొదటి పేజి తరువాయి**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వరద ముంపు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశించారు. ములుగు జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఆయన జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమావేశం నిర్వహించారు. ప్రస్తుత వర్షాకాలంలో ములుగు జిల్లాకు వరద ముప్పు పొంచి ఉందన్నారు. గత వరదల్లో ముంపుకు గురైన ప్రాంతాలలో జరిగిన సంఘటలను దృష్టిలో ఉంచుకోని ముందస్తు చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. వర్షాల దృష్ట్యా చెట్లు కరెంటు స్తంబాలు రోడ్లపై కూలే ప్రమాదం ఉన్నందున అప్రమత్తంగా ఉండా లన్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు లేకుండా చూడాలని పోలీస్ స్టేషన్ పరిధిలో గల వాగుల పరిస్థితిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఆకస్మిక వరదలు సంభవిస్తే ప్రజలనుసురక్షిత లేదా పునరావాస కేంద్రా లను తరలించేలా ఏర్పాట్లును చేసుకోవాలని సూచించారు. ప్రజల క్షేమం కోసం పోలీస్ శాఖ తరుపున తీసుకో వాల్సిన చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. పోలీస్ స్టేషన్ల వారీగా ఆయా పోలీస్ స్టేషన్లో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసుల వివరాలపై సమీక్షించారు. ఆయా కేసులు గల కారణాలను కులంకషంగా చర్చించి మార్గదర్శకాలను జారీ చేశారు. ప్రజలు, గ్రామ పెద్దల సహకారంతో ఆయా మండలాల అన్ని ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చాలని ఆదేశించారు. నేర పరిశోధన నేర నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకం అని తెలియజేశారు. అనంతరం ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో గల గ్రామీల పంట పొలాలలో అడవులలో అక్రమంగా విద్యుత్ తీగలు





అమరుస్తున్న వ్యక్తులపై కఠినంగా వ్యవహరించాలన్నారు. అనుమానితులను వెంటనే బైండ్ ఓవర్ చేయవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్‌డి ములుగు గితే మహేష్ బాబా సాహెబ్ ఐపిఎస్, ఎస్పీ శివమ్, ఉపాధ్యాయ ఐపిఎస్, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీ ములుగు రవీందర్, డిఎస్పీ, డిసిఆర్బి రాములు, స్పెషల్ బ్రాంచ్ సబ్ ఇన్స్‌పెక్టర్ చల్లరాజు, సీఐ ములుగు శంకర్, సీఐ ఎటూర్ నాగారం శ్రీనివాస్, సిఐ వెంకటాపురం బండారి కుమార్, ఎస్సై ములుగు వెంకటేశ్వర్లు, ఎస్సై వెంకటాపూర్ సతీష్, ఎస్సై పస్రా కమలాకర్, ఎస్ఐ తాడ్వాయి శ్రీకాంత్ రెడ్డి, ఎస్ఐ ఎటూర్ నాగారం తాజుద్దీన్, ఎస్ఐ కన్నాయిగూడెం వెంకటేష్, ఎస్ఐ పేరూరు కృష్ణ ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# సైలెన్సర్స్ మారిస్తే కఠిన చర్యలు తప్పవు

## వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ

*వరంగల్ క్రైమ్, జులై 18, ప్రభాతవార్త :*




వాహనదారులు తాము కొన్న ద్విచక్ర వాహనాలకు సంబంధించిన సైలెన్సర్లను మారిస్తే కఠిన చర్యలు తప్పవని వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా శబ్ధ కాలుష్యం చేస్తున్న బైకులను ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. వాటికి సంబంధించిన సుమారు 150 సైలెన్సర్లను గురువారం వరంగల్ ఎం.జీ.ఎం. జంక్షన్లో రోడ్డు రోలర్ సహాయంతో తొక్కించారు. ఈ సందర్భంగా ఏసిపి సత్యనారాయణ మాట్లాడుతూ ఎవరు కూడా ఇలా సైలెన్సర్లను మార్చకూడని అన్నారు. సౌండ్లతో శబ్ద కాలుష్యంపెంచుతున్నారని, ఇది ఒక ఫ్యాషన్‌లా యువతకు మారిందన్నారు. ఇలాంటివి పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ ఎస్ఐలు విజయ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మరణించిన పోలీస్ కుటుంబానికి భద్రత చెక్కు అందజేసిన సిపి

*వరంగల్ క్రైమ్, జులై 18, ప్రభాతవార్త :*

ఆకస్మికంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి పోలీస్ భద్రత నుండి మంజూరైన చెక్కును వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గురువారం అందజేశారు. వివరాల్లోకి వెళితే అర్మ్‌డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న రాజు గత మార్చ్ 13వ తేదీన అనారోగ్యంతో మరణించాడు. దీనితో తెలింగాణ పోలీస్ భద్రత పథకం ద్వారా మరణించిన కానిస్టేబుల్ కుటుంబానికి మంజూరు చేసిన 7 లక్షల 89 వేల రూపాయల చెక్కులను పోలీస్ కమీషనర్ చేతుల మీదుగా మరణించిన కానిస్టేబుల్ సతీమణి మాధవికి అందజేశారు. ఈ సందర్భంగా మరణించిన కానిస్టేబుల్ కుటుంబ స్థితిగతులపై ఆరా తీయడంతో పాటు, శాఖ పరంగా రావల్సిన బెనిఫిట్లను అందజేసేందుకు తక్షణ చర్యలు గైకొనాల్సిందిగా పోలీస్ కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో పరిపాలన విభాగం ఎవో రామకృష్ణ స్వామి, సెక్షన్ సూపరింటెండెంట్ జలజ, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడు శోభన్ పాల్గొన్నారు.



# రైతు రుణమాఫి అమలుకు పకడ్భందీ చర్యలు

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

*మహబూబాబాద్,జూలై18,ప్రభాతవార్త*

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు రుణమాఫి అమలుకు పకడ్భందీ చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. గురువారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించబోయే రైతు రుణమాఫి కార్యక్రమంలో జిల్లాలో పకడ్భందీగా నిర్వహించుటకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 27వేల 249మంది రైతు కుటుంబాలకు రుణమాఫి వర్తిస్తుందని ప్రభుత్వం నిబందనల మేరకు ఈ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు 12డిసెంబర్ 2018 లేదా ఆ తర్వాత మంజూరైన లేక రెన్యూవల్ అయిన పంట రుణాలకు, 9డిసెంబర్ 2023తేదీ నాటికి బకాయి ఉన్న పంట రుణాలకు ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు. మొదటి విడుతగా లక్ష, రెండవ విడుతగా ఒక లక్షా యాభైవేలు, మూడవ విడుతగా 2లక్షల వరకు దశలవారీగా రుణమాఫి కార్యక్రమం జరుగుతుందన్నారు. ఈ పథకంలో ప్రయోజనం పొందే లబ్ధిదారలు జాబితాను అన్ని మండలాల ప్రజాపరిషత్ కార్యాలయాలు, రైతు వేదికలు, తహశీల్దారు కార్యాలయాల్లో ప్రదర్శించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని సుమారు 62బ్యాంకులలు, సహకార శాఖ 6బ్యాంకులు, 18సహకార శాఖ సొసైటిల ద్వారా రైతులకు నేరుగా వారి వారి ఖాతాల్లో రుణమాఫి సొమ్ము జమ అవుతుందని, ప్రతి బ్యాంకుకు నోడల్ అధికారిని నియమించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు. రైతు రుణమాఫి కార్యక్రమంలో భాగంగా ఎమైనా సమస్యలుంటే జిల్లా కేంద్ర వ్యవసాయ శాఖ కార్యాలయంలోలో హెల్ప్‌లైన్ నెంబర్లు: జి.సుమలత ఏఎస్‌వో-7036081844, సుధాకర్-9959493403, అరవింద్-9381097902 లను ఏర్పాటుచేయడం జరిగిందని ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు ఈ నెంబర్లను సంప్రదిచాలని సూచించారు. రైతు రుణమాఫి కోసం వచ్చే రైతులకు పూర్తి సహకారం ఇస్తూ ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకర్లు, రెవెన్యూ, వ్యవసాయ, సహకార శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ డేవిడ్, వ్యవసాయ శాఖ ఏడి కె.అభిమన్యుడు, డిసిఓ సత్యనారాయణ, ఎల్‌డియం మూర్తి, జిల్లా నోడల్ అధికారి సారయ్య, బ్యాంకర్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.



# అర్హులకు రుణమాఫీని వర్తింపచేయాలి

**- మూడుదఫాలుగా అమలుచేయనున్న సర్కార్**

**- మొదటివిడత 39,635మంది రైతుకుటుంబాలు ఎంపిక**

**- రూ.233కోట్లు కేటాయించిన ప్రభుత్వం**

**- రేషన్‌కార్డులేని వారికీ వర్తింపు**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*జనగామ కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రూ.2లక్షల లోపు రైతురుణమాఫీ పథకాన్ని జిల్లాలో అర్హులైన రైతులకు వర్తింపచేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా ఆదేశించారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వ్యవసాయశాఖ, బ్యాంకు అధిఆరులతో రైతు రుణమాఫీ పథకం అమలు తీరుపై అవగాహన కల్పించారు. వ్యవసాయశాఖ, బ్యాంక్ అధికారులు సమన్వయంతో పనిచేసి సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో మొదటివిడత కింద 39,635మంది రైతు కుటుంబాలకు ఈ రుణమాఫీ వర్తిస్తుందని, అందుకుగాను మూడునియోజకవర్గాల వారీగా రూ.233కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల మేరకు మొదటి విడతగా రూ.లక్ష వరకు, రెండవ విడతగా రూ.లక్షా 50వేల వరకు మూడవ విడతగా రూ.2లక్షల వరకు దశల వారీగా రుణమాఫీ కొనసాగుతుందన్నారు. పథకం అమలుపై సమస్యలు లేకుండా సామరస్యంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రేషన్‌కార్డు లేనివారికి కూడా ఈ రైతురుణమాఫీ వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. రుణమాఫీ వర్తింపచేయడంలో గతంలో రైతులు ఇతరత్రా పథకాల చేత పొందిన రుణాలకు ఎటువంటి సంబంధం లేదని, కేవలం వ్యవసాయ రుణాలకు మాత్రమే ఈ రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ఈ సందర్భంగా రుణమాఫీ పైన బ్యాంక్ అధికారులకు పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అవగామన కల్పించారు. అనంతరం మహిళా శక్తి పథకాన్ని ప్రాధాన్యత అంశంగా భావించాలన్నారు. కుటీర పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. మత్స్యశాఖ ద్వారా సుమారుగా రెండువేల మంది లబ్ధిదారులను గుర్తించినట్లు ఆయన తెలిపారు. వారికి డీఆర్‌డీఏ, ఏపీఎంలతో కలిసి బ్యాంకర్స్ మండలస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, పాడి, కోళ్ల పరిశ్రమ ఆహార పదార్థాల ఉత్పత్తులు, మండలానికి ఒక మీసేవా కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, అలాగే సోలార్ యూనిట్స్ చేపట్టేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలన్నారు. ఈ అవగాహన సమావేశంలో జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీధర్, వ్యవసాయశాఖ అధికారి వినోద్‌కుమార్, ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారిణి లత, సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి, ఇతర బ్యాంక్‌ల అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎంపీపీ, ఎంపీటీసీల వీడ్కోలు సన్మానం

**- హాజరైన ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

*చిల్పూర్, జూలై 18 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలకేంద్రంలోని వరలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణ వీడ్కోలు కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ పదవీకాలం ముగిసిన ప్రతీ ఒక్క రాజకీయ నాయకుడు ప్రజల్లోనే ఉండాలని సూచించారు. తద్వారా పదవులు మళ్లీ వరించే అవకాశం ఉంటుందన్నారు. డబ్బులతో పదవులు, పనులు రావని, కష్టపడిన వారికే అవకాశాలు వస్తాయన్న విషయం గుర్తుపెట్టుకోవాలన్నారు. ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా విధులు నిర్వర్తించాలని సూచించారు. నియోజకవర్గంలో ఎట్టిపరిస్థితుల్లోనూ అవినీతిని సహించేది లేదని పునరుద్ఘాటించారు. జూలై 18 రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించబడిన రోజు అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగస్టు 15లోపు రెండులక్షలు పంటరుణాల మాఫీ చేస్తామన్న హామీ మేరకు ఈరోజు మొదటి విడత లక్షరూపాయలు రుణాలను తీసుకున్న రైతుల ఖాతాలో నిధులు జమ చేయబోతున్నారన్నారు.దేశంలో ఏ ప్రభుత్వం చేయని సాహసం తెలంగాణ ప్రభుత్వం చేస్తుందన్నారు. గుజరాత్ మోడల్ అనేది బీజేపీ నాయకుల మాటలకే పరిమితమైందని, రాహుల్‌గాంధీ రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఇప్పుడు తెలంగాణ దేశానికే రోల్‌మోడల్‌గా నిలుస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నప్పటికీ ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన అందిస్తుందన్నారని స్పష్టంచేశారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా నని తెలిపారు. అనంతరం ఎంపీపీ, ఎంపీటీసీలను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమం అనంతరం రాహుల్ గాంధీ, రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి క్షీరాభిషేకం చేశారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర, మండలపార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు సురేష్,మాజీ ఎంపీపీ బొమ్మ శెట్టి సరిత బాలరాజ్, బుగులు వేంకటేశ్వ రస్వామి శాశ్వత ధాత మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కేశిరెడ్డి లక్ష్మణ్‌రెడ్డి, మామిడాల లింగారెడ్డి, ఎనుననకూస కుమార్, ఎంపీటీసీలు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం

**- ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నాం**

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, జూలై 18 ప్రభాతవార్త :*

తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీతోనే ప్రజాసంక్షేమ పాలన సాధ్యమవుతుందని, ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందని డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం మాజీ ఎమ్మెల్యే, డీసీసీ జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ఒకలక్షరూపాయలు రుణమాఫీ చేస్తూ రైతుల ఖాతాల్లో డబ్బులు డిపాజిట్ చేస్తున్న సందర్భంగా సంతోషం వ్యక్తంచేస్తూ జనగామ జిల్లాకేంద్రంలోని నెహ్రూపార్కు నుంచి ర్యాలీగా చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని బాణాసంచా కాల్చుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీ ఫోటోకు క్షీరాభిషేకం చేశారు. అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ ప్రజలకు పర్వదినం లాంటిదని, గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తానని చెప్పి చేయకుండానే గద్దె దిగిపోయిందని, అదేవిధంగా ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. గురువారం లక్షరూపాయలు రుణంను రైతుల బ్యాంకు ఖాతాలో జమచేస్తున్నామని, ఈనెలాఖరు వరకు రూ.1.50లక్షలు ఆగస్టు 15వరకు రెండులక్షలు రైతులకు రుణమాఫీ కలిగిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌పార్టీతోనే ప్రజాసంక్షేమ పాలన సాధ్యమవుతుందని, బీజేపీ, బీఆర్‌ఎస్ పార్టీలు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయడంలేదని, ఆ రెండుపార్టీలను ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. ప్రజలు దేశం అందరూ బాగుండాలని కాంగ్రెస్‌పాలన సీఎం రేవంత్‌రెడ్డి ధైర్యంగా ముందుకు వెళ్లుతున్నారన్నారు. ఒకేసారి 30వేల కోట్లపై రుణమాఫీ చేయడం అభినందనీయం అన్నారు. రైతు భూమి పట్టాదార్‌పాస్‌పుస్తకం నుంచి రుణం ఉంటే అర్హులైన ప్రతీ ఒక్కరికి మాఫీ చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులను మోసం చేసిన కేసీఆర్, హరీష్‌రావు, కేటీఆర్ ముగ్గురు తెలంగాణ ద్రోహులని ఆరోపించారు. ఆగస్టు 15లోపు రెండులక్షల రుణమాఫీ చేస్తే స్పీకర్ ఫార్మెట్లో రాజీనామా చేసి ఇకముందు రాజకీయాలు చేయనన్న హరీష్‌రావు మాట నిలబెట్టుకోవాలన్నారు. హరీష్‌రావు రాజీనామా చేయని పక్షంలో ప్రజలే బుద్ధిచెబుతారన్నారు. కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికే ఇందిర, జనగామ పట్టణ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పల,తరిగొప్పుల, లింగాలఘణపురం

# రుణమాఫీ అమలుతో రైతుకళ్లలో ఆనందం

**-ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య**

*రఘునాథపల్లి, జూలై 18 ప్రభాతవార్త :*



ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్ధానాలను అమలు చేయడం కాంగ్రెస్‌పార్టీ నైజం అని నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య అన్నారు. మండలకేంద్రంలో గురువారం రైతు రుణమాఫీ సంబరాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కావ్య, నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి సింగపురం ఇందిర హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మండలకేంద్రంలోని డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మండలపరిషత్ కార్యాలయంలో సమీపంలోని రైతువేదికలో రైతులతోకలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ నాడు తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండి సోనియాగాంధీ రాష్ట్రం ఏర్పాటు చేయగా రైతులకు ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తానని ఇచ్చిన హామీని నేడు రాహుల్‌గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిజం చేశారని, దీంతో రైతులు ఆనందం వ్యక్తంచేస్తున్నారని వారు అన్నారు. రుణమాఫీ అమలుకావడంతో అన్నిగ్రామాల్లో రైతులు సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్నారన్నారు. రైతు వేదికలో ముఖ్యమంత్రి రైతులతో ముఖాముఖి మాట్లాడే వీడియో కాన్ఫరెన్స్ ఆలకించారు. కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ రోహిత్‌సింగ్, డీఏఓ వినోద్‌కుమార్, తహసీల్దార్ పురం యుగంధర్, ఎంపీడీవో శ్రీనివాస్, వ్యవసాయ అధికారి కాకి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ మేకల వరలక్ష్మి, మాజీ జడ్పీటీసీలు మారజోడు రాంబాబు, బొల్లం అజయ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా నాయకులు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి, జి.నర్సింహారెడ్డి, పోకల శివకుమార్, చెంచు రమేష్; కోళ్లరవి, మేకల నరేందర్, లోనె శ్రవణ్‌కుమార్, మాజీ ఎంపీటీసీ పేర్ని ఉషా, మహేందర్‌రెడ్డి, గాదెరమేష్, గొరిగెరవి, హుస్సేన్‌నాయక్, ఏఈవోలు, ఆయా గ్రామాల పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో కార్యకర్తలు కృషిచేయాలి

**- హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



రాను న్న గ్రామ పంచా యతీ, ఎంపీటీ సీ, జడ్పీటీసీతో పాటు మున్సి పల్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చేవిధంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు కృషిచేయాలని హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి తెలిపారు. జనగామ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు దశమంత్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం బీజేపీ జనగామ జిల్లా విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డితోపాటు బీజేపీ రాష్ట్ర సంఘటన కార్యదర్శి చంద్రశేఖర్ జీ హాజరయ్యారు. సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని, అదేవిధంగా జిల్లా వానయప్తంగా ఉన్న సమస్యల సాధనకోసం ప్రతీ గ్రామంలో మండలంలో జిల్లా కేంద్రంలో కార్యకర్తలు అందుబాటులో ఉంటూరానున్న గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ పార్టీకి ఎక్కువ సీట్లు వచ్చేవిధంగా కృషిచేయాలని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి వచ్చిన ఓట్లను మెరుగుపర్చుకుంటూ తద్వారా బీజేపీకి రానున్న ఎన్నికల్లో తెలంగాణలో అధికారంలోకి రావడానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్‌యాదవ్, రమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఉడుగుల రమేష్, బీజేపీ అనుబంధ సంఘాల ముఖ్యనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మాట ఇచ్చాం... అమలు చేసి చూపించాం

**- రైతురుణమాఫీ నిధుల విడుదల**

**కార్యక్రమంలో ఎమ్మెల్యే దొంతి**

*చెన్నారావుపేట, జులై 18, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ ఎప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామిని అమలు చేస్తూ రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల కేంద్రం చెన్నారావుపేటలోని రైతు వేదిక వద్ద రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతు రుణమాఫీ నిధులు విడుదల కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అక్కడే రాష్ట్ర ముఖ్యమంత్రి చేపట్టిన రైతువేదిక ప్రత్యక్ష కార్యక్రమాన్ని స్థానిక రైతుల అధికారులు, కార్యకర్తలతో కలిసి వీక్షించారు. నేరుగా హైదరాబాద్ నుండి ముఖ్యమంత్రి మాట్లాడిన అనంతరం రుణమాఫీ కార్యక్రమాన్ని స్వాగతిస్తూ చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ముందుగా రైతు వేదికలోకి అధికారులు, కార్యకర్తలు నాయకులు స్వాతగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రెండు లక్షల రుణమాఫీ ఒక సువర్ణ అధ్యాయమన్నారు. నాడు కాంగ్రెస్ పార్టీ వరంగల్ బహిరంగ సభలో కాంగ్రెస్ యువ నేత రాహుల్‌గాంధీ అధికారంలోకి రాగానే రెండు లక్షల పంట రుణమాఫీ చెప్పడం జరిగిందన్నారు. దానికి అనుగుణంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోనియాగాంధీ పుట్టిన రోజు సందర్భంగా డిసెంబర్ 9న ప్రకటించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా తొలివిడుతగా లక్షలోపు రెండో విడుతగా లక్ష50 ఆగస్టులో రెండు లక్షల రుణమాఫీ రైతులకు వర్తిస్తాయన్నారు. ఈ నిర్ణయంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. కాగా నర్సంపేట నియోజకవర్గంలో 12462 మంది రైతులకు గాను తొలివిడుతగా రూ.67 కోట్లు మంజూరి అయ్యాయన్నారు. అలాగే చెన్నారావుపేట మండలంలో 1296మంది రైతులకు లబ్ధిజరుగుతుందన్నారు. గతంలో సైతం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. ఇతర పార్టీల లాగా ప్రజలను మోసం చేయమన్నారు. ఒకపక్క సంక్షేమం మరో పక్క అభివృద్ధితో ఆదర్శవంతమైన పాలన చేస్తున్నామన్నారు.



పంట రుణమాఫీలో రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దన్నారు. పట్టాదారు పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు రుణమాఫీ అవుతుందన్నారు. ఇందుకు క్షేత్ర స్థాయిలో వ్యవసాయ, సిబ్బంది, సహకార సంఘాలు, బ్యాంకర్లంతా సమన్వయంగా వ్యవహరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యేలు, స్థానికులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ నగేష్, మండల స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ బాలకృష్ణ, ఏవో శశికుమార్, ఇంచార్జి ఎంపిడివో దయాకర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**ఖానాపురంలో....**

మండలంలోని అశోక్‌నగర్ గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఎల్ది శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతురుణమాఫీ సంబరాల్లో నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వరంగల్ డీసీసీ అధికార ప్రతినిధి తక్కళ్లపల్లి రవీందర్‌రావు పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్, ఏఎమ్‌సీ డైరెక్టర్ గట్టి సారంగపాణి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఈరుకు ప్రభాకర్‌రావు, నడిపెల్లి సంపత్‌రావు, జాడి అచ్యుత్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కూస మునీందర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు జాడి వెంకటేష్, మాజీ వార్డు మెంబర్స్ పోనుగోటి ప్రవీణ్‌రావు, చెరప సమ్మక్క, బుర్రమురళి, గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు మోహన్, బండి సంజీవ, అయోధ్యనగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ్ల యాకన్న, బీసీ సెల్ అధ్యక్షులు కుదురు సారయ్య, గ్రామ పార్టీ కార్యదర్శి కర్ల రాజేందర్, ఇసం నర్సయ్య, బొంపల్లి అనిల్‌రావు, ఎండి. సమ్మద్, ముడిగ రాజు, బొమ్మగాని ఉప్పలయ్య, ఒడపల్లి రాజు, యాకస్వామి, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడ్ల జగన్మోహన్‌రెడ్డి, సాగర్, ముస్తాఫా, పూల్‌సింగ్, ఎలగందుల రాజుతో పాటు తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిష్టాత్మకంగా మొదటి విడుతలో ఒక లక్ష లోపు రైతు కుటుంబానికి నేరుగా రైతుల ఖాతాల్లోకి రుణమాఫీ నిధులు విడుదల కార్యక్రమం లాంచనంగా ప్రారంభించడం జరిగింది. లబ్ధిదారులతో వీడియో కాన్ఫరెన్స్ (దృశ్య శ్రవణ మాధ్యమం) ద్వారా ముఖాముఖిగా మాట్లాడారు. నెక్కొండ మండలంలో ఒక లక్షలోపు 2649 మంది రైతులకు మొదటి విడతలో రుణమాఫీ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులతో రైతు వేదికలో సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండలంలోని మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్‌రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ గంట దామోదర్‌రెడ్డి, డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఒక లక్ష రూపాయల రైతు రుణమాఫీ చేసిన సందర్భంగా మండల కేంద్రం రైతు వేదికలో సంబరాలు నిర్వహించుకున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సందేశాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటి చైర్మన్లు బట్టు పైడయ్య, ఊరటి మైపాల్‌రెడ్డి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు దంజ్యానాయక్, హింగ్యే రామారావు, ఎంపిడివో అరుందతి, ఏవో దయాకర్, ఎంపివో శ్రీధర్‌గౌడ్, డీటీ ఉమారాణి, ఏఈ సాంబమూర్తి, ఏఈవోలు హనుమంతు, విశ్వశాంతి, మదు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. కాగా మండల కేంద్రంలో ఏకకాలంలో పంట రుణాల మాఫీ చేసిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నర్సం ఎట ఎమ్మెల్యే కాంగ్రెస్ నాయకులు పాలాబి .షేకం చేశారు. అనంతరం టపాకాయలు పేల్చారు.

## నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం**

## నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు

*నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త*



నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమితులైన పాలాయి శ్రీనివాస్‌ని మరియు డైరెక్టర్ డక్క శ్రీనివాస్‌ను గురువారం గురిజాల కాంగ్రెస్ నాయకులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు గజ్జి రాజు, గుర్రం అచ్చయ్య, బండారి చంద్రయ్య, కంకల ఓనప్ప, గోడిశాల శ్రీనివాస్, మడిపెద్ది రాములు, నర్రా కుమారస్వామి, గాదె సంబయ్య, సిరాపురపు నర్సయ్య, అల్లి రాజకుమార్, మహిళా నాయకురాళ్లు బండారి మంజుల, సూరం సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనాన్ని నిర్మించాలి

**-సిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్**


*నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త*



నర్సంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనాన్ని తొలగించి నూతన భవనాన్ని నిర్మించాలని గురువారం ఆర్డీవోకి పిడిఎస్‌యు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గత కొన్ని సంవత్సరాలుగా శిథిలా వ్యవస్థలోకి మారి భవనం పటిష్టతను కోల్పోయి గోడలు రూపులు కూలిపోవడం వర్షాకాలం వచ్చినా నుండి కురుస్తున్న వర్షాలకి భవనం ఇంకా శిథిలా వ్యవస్థలోకి మారడం ద్వారా విద్యార్థులు భయానికి గురై బిక్కు బిక్కు మంటూ విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్న పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇలా ఈ భవనాన్ని చూస్తూ పోతుంటే విద్యార్థుల ప్రాణానికి అపాయంగా మారి ఉండడం ద్వారా విద్యార్థులు విద్యకు దూరం కావడం కూడా జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి శిథిలా వ్యవస్థలో ఉన్న కళాశాలను తొలగించి నూతన భవనాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు నాయకులు శ్యామ్, కళ్యాణ్, రవి, రంజిత్, సుశీల్, పవన్ ,కళ్యాణి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్‌తండాలో తీజ్ పండుగ వేడుకల్లో

*దుగ్గొండి, జులై 18, ప్రభాతవార్త*



మండలంలోని మంగళ్‌తండా గ్రామంలో తీజ్ పండుగ వేడుకలు గిరిజనులు ఆనందంతో నిర్వహించు కున్నారు. మహిళలు, చిన్నారులు బుట్టల్లోని గోదుమ నారును(బతుకమ్మలను) భక్తి శ్రద్దలతో తయారు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించిన చెరువు నీటిలో నిమజ్జనం చేశారు. ఆటపాటలతో ఆనందోత్సవాల మధ్య వారు తీజ్ పండుగ వేడుకలను వారు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయాతండాల నాయకులు, తండావాసులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ అమలుకు కృషి చేస్తాం

*నల్లబెల్లి, జులై 18, ప్రభాతవార్త*



ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ అమలుకు కృషి చేస్తామని పీఆర్టీయు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. పిఆర్‌టియు 2024 సభ్యత్వం పక్షోత్సవాలలో భాగంగా ముఖ్య అతిథిగా నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి ఉన్నత పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఉపాధ్యాయులకు 20వేల ప్రమోషన్లు, బదిలీలు, ఇప్పించిన ఘనత పిఆర్‌టియుకి దక్కుతుందని రానున్న 2, 3 నెలల్లో ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసు రూల్స్ సాధించి ఉపాధ్యాయులకు ఎంఈవోలుగా డిప్యూటీఈవోలుగా, జూనియన్ లెక్చరర్‌గా ప్రమోషన్లు లభిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు రానున్న రెండు నెలల్లో ముఖ్యమంత్రితో మాట్లాడి చెల్లించుటకు పీఆర్‌టియు కృషి చేస్తుందని, ఉపాధ్యాయులందరికి మెరుగైన నగదు రహిత వైద్య సేవలు త్వరలోనే అమలయ్యేలా జీవో, టీఎన్జీవో సంఘం, నేతలతో కలిసి కృషి చేస్తామని శ్రీపాల్‌రెడ్డి, అనంతరం నల్లబెల్లి మండలంలోని నల్లబెల్లి, లెంకాలపల్లి, నందిగామ, రేలకుంట, రంగాపురం, ముచ్చింపులతండా, ముచ్చింపుల ధర్మరావుపేట, బోలోనిపల్లి, రామతీర్థం, అరవయ్యపల్లి, దస్తగిరి పల్లి, పాఠశాలలో సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలి

*నర్సంపేట, జులై 18, ప్రభాతవార్త*



రిటైర్మెంట్ బెనిఫిట్స్ జీవోను వెంటనే విడుదల చేయాలని కోరుతూ మహిళా అభివృద్ధి స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరి వాకాటి కరుణి కమీషనర్ కాంతి వెస్లీని కలిసి వినతిపత్రం అందించారు. తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్(బీఆర్‌టియు) రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి నేతృత్వంలో కలిసి రిటైర్మెంట్ అవుతున్న టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇస్తామని మంత్రి సీతక్క ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం భారతి మాట్లాడుతూ సుదర్ఘీకాలంగా అనారోగ్య సమస్యలతో బాదపడుతున్న వారికి కూడా ఇలాంటి రిటైర్మెంట్ అవకాశాలు ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ఖాళీ అయిన పోస్టులలో అర్హులైన ఆయాలకే భర్తీ చేయాలని, నాన్‌లోకల్‌గా ఉన్న అంగన్వాడీ టీరక్లకు బదిలీల అవకాశం కల్పించాలని కోరారు. తక్కువ వయసు ఉండి. ఈఎంఎస్‌లో ఎక్కువ వయసు పడ్డవారు ఉన్నారని వారికి బోన్ టెస్టు ద్వారా రిటైర్మెంట్ చేయాలని కోరారు. అంగన్‌వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నల్లా భారతి, వీ.రమాతార, కోశాధికారి ఎం.వేదవతి, రాష్ట్ర నాయకులు కే.ఎల్లమ్మ, బీ.శిరీష, పుష్ప, నాగలక్ష్మి, చిన్నమ్మడు, పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీని అమలుపరచడం కాంగ్రెస్ లక్ష్యం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**-చిట్యాలలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**

*చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త*

రైతులకు ఇచ్చిన హామీని అమలుపరచడానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్పష్టం చేశారు. రైతు ఋణాలను మాఫీ చేస్తామని, ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలుపరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందజలో ఉందని అన్నారు. ఈ మేరకు మండలంలోని నవాబుపేట గ్రామం నుండి కాంగ్రెస్ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో బాణాసంచా పేల్చి, సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై మాట్లాడారు. రైతు సంక్షేమం



కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. రైతులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి ఈరోజు రూ. లక్షలు రుణాలను మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వం చేయలేని సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేసి నిరూపించిందని అన్నారు. రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి నిరూపించిందని అన్నారు. రైతులు, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం వైపు అండగా ఉండాలని కోరారు. అనంతరం రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని రైతులు, కాంగ్రెస్ శ్రేణులు టీవీల ద్వారా వీక్షించి, తరించిపోయారు. కార్యక్రమంలో తహసిల్దార్ ఎండి ఖాజా మొహినుద్దీన్, ఎంపీడీవో జయశ్రీ, ఎంపీఓ రామకృష్ణ, ఇన్చార్జి ఏవో శ్రీనివాస్ రెడ్డి, ఏఈఓలు, జిల్లా, మండల నాయకులు గుమ్మడి శ్రీదేవి, ముకిరాల మధు వంశీకృష్ణ, రాజ కొమురయ్య, ఒరం సమ్మయ్య, గాజర్ల అశోక్, గడ్డం కొమురయ్య, బుర్ర శ్రీనివాస్, దొడ్డి కిష్టయ్య, కుమార్, సుదర్శన్, రాజ్ మహమ్మదర్, ఆరేపల్లి మల్లయ్య, నరసింహా రాములు, పుల్లూరి సతీష్, లక్షన్,మార్కండేయ, రాజమౌళి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన దుద్దిల్ల శ్రీను బాబు

*కాటారం, జూలై 18, ప్రభాతవార్త*



కాటారం మండలం దన్వాడ గ్రామంలో తుల్సే గారి లింగయ్య అనారోగ్యంతో మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు వ్యక్తం చేశారు. అండగా ఉంటామని మృతుని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. వారి వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## పాము కాటుతో మహిళ మృతి

*కాటారం, జూలై 18, ప్రభాతవార్త*

కాటారం మండలంలోని జాదారావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన నీలారపు పద్మ(50) అనే వివాహిత పాముకాటుతో గురువారం మృతి చెందింది. పద్మ పాము కాటుకు గురి కాగానే కుటుంబ సభ్యులు గమనించి భూపాలపల్లి ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమంగా మారడంతో వరంగల్ ఆస్పత్రికి చేరుకునేలోపు మార్గమధ్యంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలు భర్త సుమారు పది సంవత్సరాల క్రితం ఆత్మహత్య చేసుకొని మరణించినట్లు తెలిపారు. మృతురాలికి ముగ్గురు కుమార్తెలు ఉన్నట్లు తెలిపారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత

*భూపాలపల్లి రూరల్, జూలై 18, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలంలోఇ కమలాపురం గ్రామానికి చెందిన రేగళ్ల ప్రమోద్ సంఘమిత్ర డిగ్రీ పీజీ కళావాలలో బీకాం సీఏ ఫైనల్ ఇయర్ చదువుచు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగింది.కావున గురువాం భూపాలపల్లి సంఘమిత్ర ట్రస్ట్ ఆధ్వర్యంలో రేగళ్ల ప్రమోదర్ తల్లిదండ్రులైన రవి-లత లను, కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంఘమిత్ర ట్రస్ట్ నిర్వాహకలు గుర్రపు రవీందర్ మాట్లడుతూ..నిరుపేద విద్యార్థుల కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందించడం కోసం ట్రస్ట్‌ను ఏర్పాటు చేయడం జరిగిందని, రేగల్ల ప్రమోదర్ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటూ తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. సంఘమిత్ర కళాశాల ప్రిన్సిపాల్ ఎలుగూరి హరికృష్ణ, లెక్చరర్స్ మొగిలి, రాజేష్ కుమార్, రాజు నరేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్‌లను బీసీ ఏలో చేర్చాలి

*చిట్యాల, జూలై 18, ప్రభాతవార్త*

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్‌లను బిసిడి నుండి బీసీఏలో చేర్చాలని ముదిరాజ్ సంక్షేమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలో గురువారం నిరసన కార్యక్రమానిన చేపట్టారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ ఎండి ఖాజా మొహియుద్దీన్‌కు అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట మొగిలి, జిల్లా మండల నాయకులు జిల్లా అధ్యక్షుడు జోరుకసదయ్య, బోళ్ల రాజేందర్, పాణి, పుట్ట వనిత, పిట్టల రాజమౌళి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాటారం సబ్ డివిజన్‌లో రైతు రుణమాఫీ సంబరాలు

**-వేడుకల్లో పాల్గొన్న శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీనుబాబు**

*కాటారం, జూలై 18, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ మొదటి లిస్ట్ ప్రకటించడంలో మంథని నియోజకవర్గంలోని కాటారం మండల కేంద్రంలో రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి మరియు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబుకి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా దుద్దిల్ల శ్రీనుబాబు పాల్గొన్నారు. అనంతరం స్థానిక రైతు వేదికలో రాష్ట్ర ప్రభుత్వం రైతులతో నిర్వహించిన వీడియో



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి శ్రీనుబాబు మాట్లాడుతూ... రుణమాఫీ విషయంలో గత ప్రభుత్వం మాటలకే పరిమితమయ్యిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన మాటను కట్టుబడి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇవాళ రెండు లక్షల రుణమాఫీలో భాగంగా, లక్ష రుణమాఫీ చేస్తుందన్నారు. అలాగే ఆగస్టు 15 లోపు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల వరకు రుణమాఫీ చేయబోతున్నాం అని తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకి ఇచ్చిన హామీలకి కట్టుబడి ఉండి ప్రి హామీని అమలు చేసి రాష్ట్ర ప్రజల మరియు రైతుల పక్షాన నిలిచి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు జాడి మహేశ్వరి-రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎలుబాక సుజాత, రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జయశంకర్ వార్త



**జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ**

## కారల్‌మార్క్స్‌కాలనీలో బడి బాట ర్యాలీ

*భూపాలపల్లి, జూలై18, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటి పరిధిలోని 23వ వార్డు కారల్‌మార్క్స్‌కాలనీ 2 అంగన్‌వాడీ సెంటర్ ఆద్వర్యంలో గురువారం అమ్మబాట అంగన్‌వాడీ బడి బాట ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా రెండు సంవత్సరాల పిల్లలను అంగన్‌వాడిలో చేర్పించాలని ఇంటింటికి ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ రజిత, అంగన్‌వాడీ టీచర్ ఎం భారతి, ఆయా విమల, ఆశ వర్కర్ రేణుక, విఓ అద్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## నిరసన తెలుపుతున్న నాయకులను అరెస్ట్ చేసిన పోలీసులు

*భూపాలపల్లి, జూలై18, ప్రభాతవార్త*



తెలంగాణలోని బొగ్గు బ్లాకులను ప్రవేట్ పరం చేయటాన్ని నిరసిస్తూ వేలం వేయటాన్ని నిరసిస్తూ రాజ్‌భవన్ వద్ద చేపట్టిన నిరసన కార్యక్రమంలో భాగంగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరేకంగా గురువారం రాజ్‌భవన్ ముట్టడి కార్యక్రమంకు పిలుపు ఇవ్వగా తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘంకు చెందిన నాయకులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా భూపాలపల్లి ఏరియాకు చెందిన టీబీజీకేఎస్‌కు వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు రత్నం అవినాష్, నరేష్, కిరన్‌లతో పాటు 25 మంది నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు.

## ప్రమాదంకు కారకులైన వారిని శిక్షించాలి

*భూపాలపల్లి, జూలై18, ప్రభాతవార్త*

రామగుండం ఏరియాలోని ఓసీపీలో ప్రమాదంకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి ఏరియా బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. గని ప్రమాదంకు కారణమైన విషయంలో ఇద్దరు కార్మికులు చనిపోగా ఈ విషయంలో మైనింగ్ ఇన్స్‌పెక్టర్‌తో విచారణ చేపట్టాలని కోరారు. ఇద్దరు కార్మికులు చనిపోవటానికి సేఫ్టీ లేనందున ముందుగా సేఫ్టీ అధికారులపై చర్యలు తీసుకోవాలని, అనంతరం మేనేజర్‌పై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రమాదంకు గురైన వారిపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవటం పలు అనుమానాలకు తావు ఇస్తుందని, వేగవంతంగా విచారణ చేపట్టాలన్నారు. ప్రమాదంలో చనిపోయిన కుటుంబాలకు సింగరేణి యాజమాన్యం అన్ని విదాలుగా ఆదుకోవాలని, నష్టపరిహారం వెంటనే చెల్లించాలని జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు.

# ప్రగతిశీల మార్పు వెనుక కమ్యూనిస్టుల పోరాటం ఉంది

## -ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




కురవి,జూలై18,(ప్రభాతవార్త)

దేశంలో ప్రగతిశీల మార్పు వెనుక కమ్యూనిస్టుల పోరాటం ఉందని భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం మండలకేంద్రంలోని ఈశ్వరసాయి ఫంక్షన్ హాల్లో డోర్నకల్ నియోజకవర్గ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన నిర్మాణ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ శతజయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. మనపార్టీ నాయకత్వం నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి నిస్వార్థంతో పనిచేసి ప్రతి గ్రామంలో పార్టీని విస్తరింప చేయాలని అన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ ఖాళీ అవుతున్న నేపథ్యంలో మనం ఆ స్థానాన్ని భర్తీ చేసుకోవాలని రాబోయే రోజుల్లో పొత్తుల కోసం వెంపర్లాడమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ క్రియాశీలకంగా పాల్గొనడానికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వర్‌రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.విజయసారథి, అజయ్‌సారథి, శ్రీనివాస్‌రెడ్డి, కరణం రాజన్న, శ్రీనివాస్‌గౌడ్, నాగేశ్వర్‌రావు, పెరుగు కుమార్, వెంకన్న, సమ్మయ్య, రమేష్, కన్నె వెంకన్న, పాండురంగాచారి, వెంకన్న, సాంబలక్ష్మి, బిక్షపతి, నవీన్, బాలకృష్ణ, రషీద్ పాల్గొన్నారు.



# సుధనపల్లిలో అమ్మమాట-అంగన్వాడి బాట

కురవి,జూలై18,(ప్రభాతవార్త)



మండలంలోని సుదనపల్లిలో అమ్మమాట-అంగన్వాడి బాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం గ్రామంలో రెండున్నర సంవత్సరాలు ఉన్న పిల్లలను గుర్తించి వారి ఇండ్లను సందర్శించి వారి తల్లిదండ్రులకు ప్రీస్కూల్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ కార్యకలాపాలు, టైం టేబుల్, వర్క్‌బుక్స్ అందజేయడం అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలో పిల్లల నమోదు, కేంద్రంలో విద్యాభ్యాసం పూర్తి అయిన పిదప వెళ్లిపోయే విద్యార్థులకు సర్టిఫికెట్‌ల జారీ తదితర విషయాలను తెలియజేశారు. అంగన్వాడి టీచర్లు జ్యోతి, నాగేంద్ర, ఆయా లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీ చారిత్రాత్మకం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూలై18,(ప్రభాతవార్త)



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రైతు రుణమాఫీ చారిత్రాత్మకమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్‌రామరాజు అన్నారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి రైతు రుణమాఫీ ప్రారంభించిన నేపథ్యంలో మహిళా రైతులతో కలిసి కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల కళ్లలో ఆనందాన్ని నింపిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు కుదేలైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టి ఇచ్చిన హామీ మేరకు రైతు రుణమాఫీ అమలు చేశారని అన్నారు. కారుకూతలు కూసిన ప్రతిపక్ష పార్టీల నాయకులు రాజీనామా చేయడమే మిగిలి ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ప్రభుత్వానికి ప్రజల అండదండలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు గుగులోతు రాములు, నారాయణ్‌సింగ్, కృష్ణమూర్తి, బాలరాజు, పూల్‌సింగ్, శంకర్, మహిళా రైతులు ఉన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

## -ఎమ్మెల్యే రామచంద్రునాయక్

మరిపెడ,జూలై18,(ప్రభాతవార్త)



వ్యవసాయం దండుగ కాదు పండుగ అన్న రీతిలో వ్యవసాయంపై యువతకు ప్రోత్సాహం కలిగించే విధంగా ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ అన్నారు. గురువారం మున్సిపాలిటి కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో సిఎం రేవంత్‌రెడ్డి రైతుల 2లక్షల రుణమాఫీలో భాగంగా లక్ష రూపాయల రుణమాఫీ పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులను అన్ని రకాలుగా ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రతి రైతు వ్యవసాయం దండగ కాదు పండుగ అన్న రీతిలో వ్యవసాయం చేసేందుకు ప్రోత్సాహకంగా అనేక రాయితీలు కల్పిస్తున్నామన్నారు. దేశచరిత్రలోనే ఎన్నడూ కనీవిని ఎరుగని రీతిలో సిఎం రేవంత్ రెండు లక్షల రుణమాఫీ చేస్తున్నారన్నారు. బిఆర్ఎస్ నాయకులు ఈ రెండు లక్షల రుణమాఫీని జీర్ణించుకోలేక లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటిని అమలు చేస్తుందని ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు సైదులు, మండలపార్టీ అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు యుగంధర్‌రెడ్డి, అప్జల్, రాంలాల్, అంబరీష, రవినాయక్, ఎం.డి తాజుద్దీన్, ఎం.డి అజీజ్‌పాషా, ఐలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిని పాఠశాలను సందర్శించి డిఈవో

## -విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదువాలి

## -జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

మహబూబాబాద్,జూలై18,(ప్రభాతవార్త)



విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. గురువారం పట్టణంలోని కెజిబివి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వంటగదిని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందజేయాలన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించి పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు పేరు తీసుకరావాలన్నారు. చదువుతో పాటు క్రీడల్లో రాణించాలన్నారు. లక్ష్యాన్ని ఏర్పర్చుకొని ఆ లక్ష్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ విద్యాసంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. పిల్లలతో మాట్లాడి వారికి సౌకర్యాలు ఎలా ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. కాగా ఈ మేరకు ఉపాధ్యాయురాళ్లు ఇటీవల వర్షానికి పాఠశాల భవనం, టాయిలెట్స్ చెందిన డోర్లు, ఇతర మరామత్తుల కొరకై డిఈవోకు విన్నవించారు. స్పందించిన డిఈవో డార్మెటరి, వంటగదులు, టాయిలెట్స్ యొక్క పునర్నిర్మాణం అనుమతికై కృషిచేస్తానని తెలిపారన్నారు. డిఈవో వెంట జిసిడివో విజయకుమారి, విజయసుశీల, శ్రావణిలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాళ్లు కల్పనాదేవి, హిమబిందు, అరుణ, సునిత, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

మరిపెడ,జూలై18,(ప్రభాతవార్త)

ఆశా కార్యకర్తలు కోవిడ్ సమయంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా వైద్య సేవలు అందించిన ఆశా కార్యకర్తలకు కనీస వేతనంగా రూ.26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు దుండి వీరన్న కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మరిపెడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్‌హెచ్‌ఎం స్కీంకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కోత విధించిందని వెంటనే బడ్జెట్‌ను పెంచాలన్నారు. హెల్త్ డిపార్ట్‌మెంట్‌ను ప్రైవేట్ పరం చేయకుండా ప్రభుత్వ రంగ సంస్థలోనే ఉంచాలన్నారు. ఆశాలకు ఈఎస్ఐ, పిఎఫ్ ఇన్సూరెన్స్ లాంటివి వర్తింపజేయాలన్నారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు అయినాల ఉపేంద్ర, మండల అధ్యక్షురాలు ఆసియా, మంగమ్మ, నిర్మల, వసంత, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.



# అంతర్‌జిల్లా దొంగ అరెస్ట్

## -సుమారుగా 2,72,000-విలువైన వెండి, బంగారం

## -సెల్‌ఫోన్, పల్సర్‌బైక్ స్వాధీనం.

## -టౌన్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్

మహబూబాబాద్,జూలై18,(ప్రభాతవార్త)



అంతర్‌జిల్లా దొంగను పట్టుకున్నట్లు మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ తెలిపారు. గురువారం పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడిస్తూ ఎస్సై బి.విజయ్‌కుమార్ తన సిబ్బందితో ఈదులపూసపల్లి రోడ్డులోని మహర్షి స్కూల్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా ఈదులపూసపల్లి వైపు నుండి వస్తున్న పాల్వంచకు చెందిన కోట్ల ముత్యాల రావు నెంబరు ప్లేట్ లేని పల్సర్ బైక్‌పై వస్తుండడంతో పోలీస్ వారిని చూసి పారిపోతుండగా అతనిని వెంబడించి పట్టుకొని విచారించగా ఎలాంటి కాగితాలు చూపించకపోవడంతో గతంలో సదరు కోట్ల ముత్యాలరావు పలు దొంగతనాల కేసులో అరెస్ట్ కాబడి జైలుకు పోయి వచ్చినందున అతన్ని విచారించగా పట్టణంలోని నెహ్రూసెంటర్‌లో దొంగతనం చేశానని ఒప్పుకోగా అతన్ని తనిఖీ చేయగా అతని వద్ద గత కొన్ని నెలలుగా మహబూబాబాద్ పట్టణంలో దొంగలించిన 2,72,000/- విలువ చేసే కొన్ని వెండి, బంగారం, సెల్‌ఫోన్‌లు ఉన్నాయి. వాటిని విక్రయించడానికి తీసుకపోతున్నాడని అతన్ని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. నిందితున్ని చాకచక్యంగా పట్టుకున్న ఎస్సై బి.విజయ్‌కుమార్, క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్, డిఎస్పి తిరుపతిరావులు అభినందించారు.

# లింగ్యతండా(బి) హెచ్.ఎంను సస్పెండ్ చేయాలి

కురవి,జూలై18,(ప్రభాతవార్త)

అవినీతి అక్రమాలకు పాల్పడుతూ విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టకుండా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న మండలంలోని లింగ్యతండా(బి) ప్రభుత్వ పాఠశాల హెచ్.ఎంను సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కమిటీ సభ్యులు గంధసిరి జ్యోతిబసు డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ యేడాది విద్యా సంవత్సరం ప్రారంభమైన నాటి నుండి నేటి వరకు మెనూ ప్రకారం భోజనం, గుడ్లు అందించడం లేదని ఆరోపించారు. పాఠశాలకు రోజు ఏనిమిది మంది విద్యార్థులు మాత్రమే వస్తున్నారని రిజిస్టర్‌లో మాత్రం 23మంది పేర్లు నమోదై ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు పూర్తి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ముదిరాజ్‌లను బిసి ఏలో చేర్చాలి

నెల్లికుదురు,జూలై 18, (ప్రభాతవార్త)

ముదిరాజ్‌లను ప్రభుత్వం బిసి ఏ జాబితాలో చేర్చాలని ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి నీలం దుర్గేష్,జిల్లా కన్వీనర్,మండలంలోని శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మెన్ గుండా వెంకన్న అన్నారు.గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు సొసైటీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాజుకు వినతి పత్రం అందచేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ సంఖ్య కలిగిన జనాభా ఉన్నప్పటికీ అభివృద్ధిలో మాత్రం వెనుకబడి ఉన్నామని వాపోయారు.మా జనాభాలో కొంతమంది మత్స్యకార వృత్తి,తోటల పెంపకం ఇతర వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని,ఇతర వృత్తులపై ఉండి అత్యంత పేదరికంలో దుర్భరమైన పరిస్థితులలో తమ జీవరాన్ని కొనసాగిస్తూ సమాజంలో



సామాజిక,ఆర్థిక,రాజకీయ రంగాలలో అత్యంత తక్కువ స్థాయిలో ఉన్నామన్నారు.ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ముదిరాజులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షులు కుక్కల ఐలయ్య,మండల ప్రధాన కార్యదర్శి గువ్వ శ్రీనువాస్,ఉపాధ్యక్షులు నారబోయిన మల్లయ్య,మేవ రాష్ట్ర కార్యదర్శి తోట రమేష్,నెల్లికుదురు సొసైటీ అధ్యక్షులు కోల సోమయ్య,నైనాల సొసైటీ అధ్యక్షులు బత్తిని వెంకన్న,బ్రాహ్మణకొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు పిట్టల యాకయ్య,రాజులకొత్తపల్లి సొసైటీ అధ్యక్షులు గొడుగు సత్తయ్య,శ్రీరామగిరి సొసైటీ అధ్యక్షులు ఆవుల వెంకన్న,పార్వతమ్మగూడెం సొసైటీ అధ్యక్షులు వీరయ్య,మదనతుర్తి సొసైటీ అధ్యక్షులు మంద వీరస్వామి,ఆలేరు సొసైటీ అధ్యక్షులు బాదం ఉప్పలయ్య, నర్సింహులగూడెం సొసైటీ అధ్యక్షులు బిక్షపతి,ఎర్రబెల్లిగూడెం సొసైటీ అధ్యక్షులు బండారి మల్లయ్య,మంద అశోక్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి :** తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ జనాభ కలిగినా వెనుకబడిన తరగతుల్లో ఉన్నామని, ముదిరాజ్‌లను గత ఎన్నికల కాంగ్రెస్ ఇచ్చిన హామీల మేరకు బిసిడి నుండి తొలగించి బిసి ఏలో చేర్చాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు డాక్టర్ బండా ప్రకాష్ ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు మల్లం యాకయ్య ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ నరసింహారావుకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో మల్లం ముత్తయ్య,ఐలయ్య,నీలం యాకయ్య, మద్దె వెంకన్న,గుండ్రపల్లి శంకరయ్య, శ్రీనివాస్, సంపత్, రాములు,పెద్ద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.




## సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

దంతాలపల్లి,జూలై 18, (ప్రభాతవార్త)



రైతులను రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని మండల పార్టీ అధ్యక్షులు బట్టు నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ ఆదేశాల మేరకు రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణమాఫీ చేసిన సందర్భంగా సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశామన్నారు.కేసిఆర్ లాగ మాయమాటలు చెప్పి మాటతప్పడు కాంగ్రెస్ విధానం కాదన్నారు, కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే అమలు చేసి తీరుతుందన్నారు.

# రుణమాఫీతో రైతుల కళ్లల్లో ఆనందం

### రైతు వేదికలో రుణమాఫీ సంబురాలు

### భారీగా తరలివచ్చిన రైతులు

నెల్లికుదురు,జూలై 18, (ప్రభాతవార్త)

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేస్తామని ప్రకటించిన ఎన్నికల్లో గెలిచిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను తూచ తప్పక అమలు చేయాలనే లక్ష్యంతో ముందుకు పోతుంది.ఇప్పటికే కొన్ని పథకాలు అమలు చేసినప్పటికి



నేడు గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే రుణమాఫీ ప్రక్రియను తిలకించడానికి రైతు వేదికల్లో విడియో కాన్ఫిరెన్స్ ను ఏర్పాటు చేయగా,మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం రైతులతో కిటకిటలాడుతూ రైతుల పండుగ వాతావరణం నెలకొంది.కాగ విడియో కాన్ఫరెన్స్ ద్వారా రుణమాఫీని పురస్కరించుకుని రైతులు,మంత్రులు ప్రసంగాలు,రైతులతో ముఖ్యమంత్రి ముఖాముఖితోపాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రుణమాఫీని ప్రారంభించే దృశ్యాలను కన్నుల విందుగా వీక్షించారు.రూ.1లక్షలోపు రుణాలు ఉన్న రైతులు 2275గాను రూ.దాదాపు 21కోట్లను రైతుల ఖాతాల్లో పడనున్నట్లు వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో కొద్దిసమయం సిగ్నల్ అంతరాయంతో దృశ్యాలు కన్పించక ఇబ్బందులు పడ్డారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోడిచింతల రాజు,ఎంపిడిఒ బాలరాజు,ఎంఏఒ నెలకుర్తి రవీందర్‌రెడ్డిలతోపాటు నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎడెళ్ళ యాదవరెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్‌గౌడ్,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్,జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్,పట్నంశెట్టి నాగరాజు,జిలుకర యాలాద్రి,పులి వెంకన్న,మద్ది రాజేష్,మండల యూత్ అధ్యక్షులు



గోగుల అశోక్ వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు,రైతులు ఏఈఒలు ప్రవీణ్, ముజాహిద్,వ ణికంఠలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

**ఇనుగుర్తి :** రైతులను రాజుగా చూడలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,రైతులకు ఏకకాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసి రైతుభంధువుగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిలిచాడని పలువురు నాయకులు,రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కాగ గురువారం రుణమాఫీ ప్రక్రియను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించడంతో మండలంలోని చిన్ననాగారం,చిన్న ముప్పారం, కోమటిపల్లిలతోపాటు వివిధ గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.రైతులు,రైతు సంఘాలు, మండల, గ్రామపార్టీ సంఘాల ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, జిల్లా నాయకులు బైరు అశోక్,గుజ్జునూరి



బాబురావు,త మ్మడపల్లి కుమార్,చిన్నాల కట్టయ్య, మాజీ ఎంపిటీసి కదిరే జగన్,కాలేరు శివాజీ,గ్రామపార్టీ అధ్యక్షులు గంజి రాజేందర్‌రెడ్డి,రావుల మల్లేషం, కామినేని సురేష్,జనార్ధనన,లక్ష్మారెడ్డి,దేవులపల్లి వెంకన్నలతోపాటు పలువురు పాల్గొన్నారు.

**నర్సింహులపేట :** సోనియా,రాహుల్‌గాంధీ కుటుంబం తెలంగాణ ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో రూ.2లక్షలు రుణాన్ని మాఫీ చేయడం చరిత్రలో నిలిచిపోనుందని మండల పార్టీ అధ్యక్షులు జినుకల రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ అదేశాల మేరకు సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడంతో టిఆర్ఎస్ నాయకులు దిక్కుతోచని స్థితిలోకి వెళ్ళిపోయారని ఎద్దెవ చేశారు.ఎమ్మెల్యే హరీష్‌రావు మాటతప్పని వ్యక్తి ఐతే వెంటనే రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి లింగారెడ్డి సోమిరెడ్డి,డైరెక్టర్ రజినీకాంత్‌రెడ్డి, ఎస్టీ,ఎస్సి, బిసి,మైనార్టీ సంఘాల మండల అధ్యక్షులు గుండగాని వెంకన్న, మహబూబ్‌ఖాన్,దస్రు నాయక్ సీనియర్ నాయకులు అలువాల శ్రీనివాస్, రమేష్, విజయపాల్‌రెడ్డి, పల్లెల శ్రీనివాస్, రామకృష్ణ,



మధూకర్‌రెడ్డి, శ్రీనివాస్,అనీల్ నాయక్, వీరనన,రమేష్, వెంకన్న,రాజేందర్ నాయక్,తోట సురేష్,దోమల యాదగిరి,వ ఐఖేష్, యాకన్న, శ్రీను, వీరన్న,మయిపాల్‌రెడ్డి,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**తొర్రూరు :** రైతును రాజులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ కింద నిధులు విడుదల చేసిన సందర్భంగా మండలంలోని మాటేడు గ్రామంలో గురువారం రైతు వేదికలో రైతులు ఘనంగా సంబరాలు నిర్వహించారు.అంతకుముందు బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని డీజే గీతాలకు నృత్యాలు చేసి ఎడ్ల బండ్ల ర్యాలీతో రైతులు ఆనందం వ్యక్తం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాదులో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ను స్థానిక రైతు వేదికలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ కమిషన్ చైర్మన్ మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్యలు వీక్షించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి,సిరిసిల్ల రాజయ్యలతో కలిసి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ రైతును రాజును చెయ్యడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని,లక్షల మంది రైతుల కండ్లల్లో ఆనందం చూడడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేసి చూపిందన్నారు .సోనియాగాంధీ ఇచ్చిన మాట ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేసి మాట తప్పని ప్రభుత్వమని నిరూపించారన్నారు.రైతు రుణమాఫీ ప్రభుత్వం చేయలేదని అవాకులు చవాకులు పేలిన మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామాకు సిద్ధంగా ఉండాలన్నారు.రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఘనత దేశంలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.రైతుల నమ్మకాన్ని సురగొనే విధంగా రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం శక్తి వంచన లేకుండా పనిచేస్తుందన్నారు.తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ ప్రజా పాలనలో సంతోషంగా ఉన్నారని తెలిపారు.అర్హులైన రైతులందరికీ తొలి విడత రూ.1 లక్ష వరకు,2వ విడతలో రూ.1.50 లక్షల వరకు,3వ విడతలో 2 లక్షల వరకు రుణమాఫీ జరుగుతుందన్నారు.పాలకుర్తి నియోజకవర్గంలో 14,644 మంది లబ్ధిదారులకు రూ.80.65 కోట్లు రైతు రుణమాఫీ కింద రైతుల ఖాతాలలో జమ కావడం ఆనందదాయకమన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు ఆర్డీవో నర్సింగారావు,కాంగ్రెస్ అధికార ప్రతినిధి ముత్తినేని సోమేశ్వరరావు,పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,కాంగ్రెస్ జిల్లా నాయకులు హనుమాండ్ల తిరుపతిరెడ్డి,తహసిల్దార్ వినోద్ కుమార్,డివిజన్ ఉద్యాన శాఖ అధికారి సిహెచ్ రాకేష్,తాజీ మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నల్లమాస మహేష్,మాజీ సర్పంచ్ శోభ యాకయ ,పిఎసిఎస్ డైరెక్టర్ జనార్దన్ రాజు,కాంగ్రెస్ గ్రామ నాయకులు సురేందర్ రాజు.నరసింహారెడ్డి,మహంకాళి అశోక్,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

**చిన్నగూడురు :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామి మేరకు రైతు రుణమాఫీ ప్రారంభించడంతో రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తూ గురువారం మండలకేంద్రంలో రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్, మండలపార్టీ కార్యదర్శి నగేష్, మండల మహిళా అధ్యక్షురాలు శోభారాణి, గ్రామపార్టీ అధ్యక్షుడు రమేష్, పిల్లి వీరన్న, శేఖర్, ఉప్పలయ్య, శంకరయ్య, శ్రీను, అనిల్, వెంకన్న, బ్రహ్మం, జాని తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యోగాల పేరుతో మోసం చేసిన ముగ్గురు వ్యక్తుల అరెస్ట్

## -జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*



ఉద్యోగాల పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే గురువారం పత్రిక సమావేశంలో తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి...జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం మరియు జిల్లా పోలీస్ కార్యాలయంలలో సెక్యూరిటీ గార్డ్సు మరియు స్వీపర్ పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిలో పనిచేయుటకు కాంట్రాక్టు తనకి వస్తుందని నమ్మబలికి కరీంనగర్ టౌన్‌కు చెందిన గుర్రం శ్రీనివాస్‌రావు అను అతను మరియు అతని కింద పని చేసే సన్నాయిల సుభాష్ సుభాష్ కాలనీకి చెందిన భూపాలపల్లి మరియు మోకిడి అశోక్ తండ్రి కాసింపల్లి గ్రామం కలిసి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగులు మరియు ఆశావాహుల వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద నుండి లక్ష నుండి రెండు లక్షల వరకు మొత్తం దాదాపు 50 నుండి 60 లక్షలు వసూలు చేసి కొన్నిరోజులు జాబు కల్పించినట్లు వారిచే డ్యూటీలు చేయించి, జీతాలు ఇవ్వకుండా తప్పించుకు తిరిగేసరికి వారికి అనుమానం రావడంతో గుర్రం శ్రీనివాస్‌రావును నిలదీయగా కొంత మందికి డబ్బులు తిరిగి ఇచ్చాడు. మిగితా బాధితులు చెక్కులు రాసి ఇవ్వగా శ్రీనివాసరావు అకౌంట్‌లో డబ్బులు లేకపోయేసరికి డబ్బులు చెల్లించిన నిరుద్యోగులు శ్రీనివాసరావును నిలదీసి అడగగా అతడు మరియు అతని కింద పని చేసే వ్యక్తులు అందరు కలిసి భూపాలపల్లి కలెక్టరేట్ కార్యాలయం పక్కన వారిని కొట్టి వారి వద్ద గల చెక్కును, లాక్కుని, చంపుతానని బెదిరించగా, ఇట్టి విషయమై బాధితుడైన పిర్యాదుదారుడు దొంగల చందు భూపాలపల్లి పోలీస్ స్టేషన్‌లో శ్రీనివాసరావు, అతని కింద పనిచేసే సుభాష్, అశోక్‌పై ఫిర్యాదు చేయగా వారిపై కేసు నమోదు చేసి నిందితులైన పై వారిని పట్టుకొని వారి నుండి అట్టి చెక్కును, మరియు వారి వద్ద గల ఒక కారును స్వాధీనపరుచుకొని గురువారం వారిని రిమాండ్‌కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ... ఎవరైనా ఇలా నిరుద్యోగుల మరియు ఆశవాహులను ఆసరగా చేసుకొని ఉద్యోగాలు పెట్టిస్తామని డబ్బులు వసూలు చేసి మోసం చేస్తే చట్ట పరంగా వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. అలాగే ఎవరైనా ఇలా మోసపోయి ఉంటే వెంటనే వచ్చి సంబంధిత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని ఎస్పీ కోరారు. ఈ కేసు చేధనలో ఉత్తమ విధులు నిర్వర్తించిన సీఐ నరేష్ కుమార్, భూపాలపల్లి, సిసిఎస్ ఎస్ఐలు ప్రసాద్, సుధాకర్, రమేష్, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ సదానందం, భూపాలపల్లి పిఎస్ కానిస్టేబుల్లు వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, రాంబాబులను ఎస్పీ కిరణ్ ఖరే అభినందించారు.

# నలుగురు దొంగలను అరెస్టు చేసిన గీసుగొండ పోలీసులు

*వరంగల్ క్రైమ్, జులై 18, ప్రభాతవార్త :*



గురువారం వరంగల్ గొర్రెకుంట క్రాస్ రోడ్ సమీపంలో గీసుగొండ పోలీసులు నలుగురు దొంగలను అరెస్టు చేశారు. గురువారం గీసుకొండ పోలీస్ స్టెషన్లో ఇన్స్‌పెక్టర్ బాబూలాల్ వివరాలను వెల్లడించారు. గురువారం గీసుకొండ యస్.ఐ. జాని పాష ఆధ్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా నలుగురు వ్యక్తులు రెండు స్కూటీలపై అనుమానస్పదంగా ప్రయాణిస్తుండగా పోలీసులు వారిని పట్టుకొని విచారించగా నలుగురు వ్యక్తులు పల్లకొండ ఉపేందర్, పల్లకొండ వంశీ, పులిచేరి ప్రసాద్ మరియు జూలూరి ధనుష్ అనుమానాస్పదంగా దొరికారని వారి నివాసం వరంగల్ కాశీబుగ్గ ప్రాంతానికి చెందిన వారమని తెలిపారని గతంలో గొర్రెకుంటలోని టిఎస్ ఎన్పీడీసీఎల్ ట్రాన్స్ఫర్మర్ రిపేర్ షెడ్ లోని కాపర్ వైర్లను గోపాల్‌రెడ్డి నగర్ ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను మరియు హరిహర ఎస్టేట్‌లోని అపర్ణ అపార్ట్‌మెంట్‌లో ఇంటి తాళం పగులగొట్టి డబ్బులను దొంగతనం చేసినట్లు వారు ఒప్పుకున్నారని తెలిపారు. ఆ దొంగతనానికి వాడిన స్కూటీలను సీజ్ చేసి ఆ నలుగురిని అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి గురువారం కోర్టు ముందు హాజరు పరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గీసుగొండ యస్.ఐ. జానిపాష, ఎఎస్ఐ సుదర్శన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి వర్ధంతి సభను జయప్రదం చేయాలి

*కొత్తగూడ జులై 18 ప్రభాతవార్త*

విప్లవ వీరుడు దళనేత భరత్ స్వగ్రామం ఎంచగూడెంలో ఆయన 24వ వర్ధంతిని కుటుంబ సభ్యులు, గ్రామప్రజలు కలిసి ఈనెల 19న ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. భరత్ 1986లో సిపిఐ(ఎంఎల్) జనశక్తి పార్టీకి ఆకర్షితుడై దళంలో చేరాడు. పార్టీలో చేరేవరకు ఒక కుమారుడు ఉన్నాడు. పార్టీలో దళకమాండర్‌గా భరత్, దేవన్న, జార్జి అనే పేర్లతో కొనసాగుతూ వచ్చాడని అన్నారు. కె కె డబ్ల్యు( ఖమ్మం, కరింనగర్, వరంగల్)కార్యదర్శిగా, పార్టీ రాష్ట్ర నాయకునిగా పనిచేశాడు. 1997 సంవత్సరంలో పార్టీలో చీలిక అనంతరం సిపిఐ(ఎంఎల్)జనశక్తి రాజన్న వర్గం వైపు నిలబడి పార్టీ ని పునఃనిర్మాణం చేశాడు. 19 జులై 2000 రోజున సరసనపల్లిలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో దళనేత భరత్ మృతి చెందాడు. అంతకు ముందు కొత్తగూడ, ములుగు సరిహద్దు అడవుల్లో జనశక్తి ప్లీనరి పై దాడి జరిగింది. ఆదాడిలో భరత్ తీవ్రంగా గాయపడ్డాడు, అతరువాత తనను జోలెలో సరసనపల్లి గ్రామం తీసుకువచ్చి ఆసుపత్రికి పంపి ఒచ్రేకమంలో మరలా జరిగిన దాడి లో భరత్ తో పాటు గుండాల దళక ˜మాండర్ విజయ్ దళ సభ్యుడు రాజులు మరణించారు. దళంలోకి వెళ్ళాక˜ ఇంకో కుమారుడు జన్మించాడు. ప్రస్తు తం ఇద్దరు కుమారులు పిహెచ్‌డీ పూర్తిచేసి, పెద్దకుమారుడు బిట్స్ లో హెచ్‌ఓడీ గా, చిన్న కుమారుడు హైదరాబాద్‌లో ప్రొఫేసర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. భరత్ బండి కొమురమ్మ, నర్స య్య దంపతులకు జన్మించాడు. తను ఎక్కుగా ములుగు, భూపాలపల్లి ప్రాంతాల్లో పనిచేశాడు. భరత్ సంస్మరణ సభ ఎంచగూడెం గ్రామంలో కుమారులు డాక్టర్ క్రిష్ణ, డాక్టర్ శ్రీనుల ఆధ్వర్యంలో 19న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి అరుణోదయ విమలక్క, అమర్‌లతో పాటు పంచాయితీ శాఖ మంత్రి సీతక్క, నకరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, పుష్పక్కలు హాజరు కాన్నుట్లు తెలిపారు.



# ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ ప్రావీణ్య

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*

ఇప్పటి వరకు మన ఊరు మనబడి కార్యక్రమం కింద పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలోని తరగతి గదుల్లో చేపట్టిన విద్యుత్, టాయిలెట్స్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి ఇంకా ఏవైనా పనులు ఉంటే వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనుల పరిశీలన అనంతరం కలెక్టర్ పాఠశాల విద్యార్థులతో మాట్లాడారు. ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు, అందరికీ అందాయాని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణంలో ఉన్న మిడిదొడ్డివాడ అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. అంగన్వాడీ కేంద్రం గురించిన వివరాలను అక్కడ సిబ్బందిని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి డీఈవో వాసంతి, జిల్లా సంక్షేమ అధికారి మధురిమ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి

*కొత్తగూడ జులై 18 ప్రభాతవార్త*




కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రైతు డిక్లరేషన్ లో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం నేడు 11,50 లక్షల మందికి రైతన్నలకు ఆగస్టు 15 లోపు మూడు విడతలుగా ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మరియు కేబినెట్ మంత్రులతో కూడిన చిత్రపటానకి పాలాభిషేకం మండల కేంద్రంలోని అంబెద్కర్ విగ్రహం వద్ద చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య మాట్లాడుతూ గతంలో రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందేనని అన్నారు. రైతును రాజును చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు దనసరి అనసూయ(సీతక్క) కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పటేల్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య, నేతృత్వంలో పాలాభిషేకం కార్యక్రమాన్ని ఘనంగా నిరశహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చల్లా నారాయణరెడ్డి, బానోత్ రూప్‌సింగ్, లావన్య వెంకన్న, సుకం ˜బోయిన మొగిలి, ఇర్ప రాజేశ్వర్‌రావు, గుమ్మడి సమయ్య, హాలావత్ సాలుకిసురేష్, సల్మాన్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## చేపల చెరువా..కొండచిలువల చెరువా

### ఒకే చెరువులో 5 కొండచిలువలు



*కొత్తగూడ జులై 18 ప్రబాతవార్త*

ఒకే చెరువులో 5 కొండచిలువలు దొరకడంతో అది చేపల చెరువా..లేక కొండచిలువ పాముల చెరువా అని ఆయకట్టు రైతులు భయపడుతున్నారు. మండలంలోని వేలుబెల్లి గ్రామంలోని చెరువులో మెన్ననే ఒక కొండచిలువ దొరికింది. దానిని అటవి శాఖ సిబ్బంది అడవిలో వదిలి పెట్టారో లేదో గురువారం మళ్లీ చెపల వలలో మరోక కొండచిలువ చిక్కడంతో చుట్టప్రక్కల గ్రామాల రైతులు చాపల చెరువా..కొండచిలువల చెరువా అని చెరువులోకి చేపల వేటకు వెళ్లాలంటే భయపడుతున్నారు.

# రైతు రుణమాఫి సంబరాలు

*కేసముద్రం రూరల్, జూలై 18, ప్రభాతవార్త*

మండలంలోని తాళ్లపూసపల్లి గ్రామపంచాయతీ పరిధిలో కాంగ్రెస్ గ్రామపార్టీ అధ్యక్షుడు నరేటి కొమురయ్యగౌడ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కాగా మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కట్ల శ్రీనివాస్, భూలోకరెడ్డి, నాగెల్లి వెంకన్న, మేడి ఉప్పలయ్య, వెంకన్న, వెంకటేశ్వర్లు, బీరం గోపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాకయ్య, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లెల్లో పంట రుణమాఫీ సంబరాలు

**మొదటి పేజీ తరువాయి**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గురువారం సాయంత్రం నాలుగు గంటలకు మొదటి విడుతగా రూ.లక్షను రైతుల ఖాతాల్లో తెలంగాణ ప్రభుత్వం జమ చేసింది. అనంతరం సీఎం







రేవంత్‌రెడ్డి తెలంగాణ ప్రజలను ఉద్దేశించి సందేశాలను ఇవ్వగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మండల కేంద్రాలలోని రైతు వేదికలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడగా రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రాలలో టీవీల ద్వారా దృశ్యశ్రావణ మాధ్యమాల ద్వారా రైతులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని తిలకించారు. కాగా నియోజక వర్గాలలో మండల కేంద్రాలలో, గ్రామాలలో సైతం పల్లెల్లో అన్నదాతలు స్వీట్లు పంచి సంబరాలు జరుపుకున్నారు. జిల్లా మంత్రుల ఎమ్మెల్యేల ఆధ్వర్యంలో నియోజక వర్గాల్లో సీఎం రేవంత్‌రెడ్డి ఫ్లెక్సీలకు పాలాభిషేకాలు చేశారు. కొన్ని నియోజక వర్గాల మండల





కేంద్రాలలో కాంగ్రెస్ పార్టీ జెండాలను చేతబూని బైక్ ర్యాలీలు భారీ ఎత్తున నిర్వహించారు. ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోనే 12 నియోజకవర్గాల్లో ఆయా నియోజకవర్గాల ఎమ్మె ల్యేల ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనలు, సదస్సులు నిర్వహించి ప్రభుత్వం చేస్తున్న ప్రభుత్వ పథకాల అమలుతో పాటు అప్పుల్లో కూరుకు పోయిన అన్నదాతలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఆదుకుంటున్న ఆవశ్యకత గురించి ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులకు సందేశాన్ని ఇచ్చారు.

# ఇబ్బందులు తలెత్తకుండా రైతు ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**-రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్ ద్వార పరిష్కారానికి చర్యలు...**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా ఋణ మాఫీ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. గురువారం సమీకృత కలెక్టర్ కార్యాలయపు సమావేశ మందిరంలో రైతు రుణమాఫీ ప్రక్రియపై అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తపై వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంకర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లా వ్యాప్తంగా 16,502 మంది రైతులకు రైతు రుణమాఫీ జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హత కలిగిన ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగు తుందని ఆయన తెలిపారు. మొదటి విడత రుణమాఫీలో భాగంగా ఒక లక్ష రూపాయలు లోపు బకాయిలు ఉన్న రైతుల ఖాతాలలో డబ్బు జమ అవు తుందని తెలిపారు. రెండవ విడత ఈ నెల 31 నుండి ప్రారంభం అవు తుందని అన్నారు. బ్యాంకర్లు రైతులకు ఇబ్బందులకు గురి చేయకుండా రుణమాఫీ ప్రక్రియ కొనసాగించాలని అన్నారు. రైతుల పట్టాదారు పాసు పుస్తకాలు, ఆధార్ నంబర్, బ్యాంక్ వివరాలు తెలుసుకోవాలని పేర్కొన్నారు. రైతులకు ఇచ్చిన రుణ వివరాలు, రుణమాఫీ జరిగిన తరువాత మిగిలిన రైతుల వివరాలు కూడా సేకరించాలని, ఋణ మాఫీ వచ్చిన వారి వివరాలు, రాని వారి వివరాలు పక్కగా ఉండాలన్నారు. బ్యాంకులలో ప్రత్యేక సమయం, ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేసి రైతులకు ఇబ్బందులు తలెత్త కుండా చూడాలన్నారు. రైతు ఋణ మాఫీ ప్రారంభోత్సవ కార్య క్రమంలో





వ్యవసయా అధికారులు, బ్యాంకర్లు పాల్గొనాలని సూచించారు. బకాయిలు ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రెండు లక్షల రూపాయల రుణమాఫీ జరుగుతుందని, రైతులు రుణమాఫీకి దరఖాస్తు చేసేప్పుడు తప్పకుండా పట్టాదారు పాసుపుస్తకాలు, బ్యాంక్ పాసు పుస్తకాల జిరాక్స్ కాపీలను జతపరచాలని ఆయన పేర్కొన్నారు. 2023 డిసెంబర్ 09వ తేది వరకు బ్యాంకుల్లో పంట ఋణాలు తీసుకొని ఇప్పటి వరకు తిరిగి చెల్లించని రైతులకు ఋణ మాఫీ ఉంటుందని తెలిపారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలో ఋణ మాఫీకి సంబంధించి అర్హుల యొక్క జాబితా వ్యవసాయ శాక ద్వారా బ్యాంకులకు తెలియపరచడం జరుగుతుందని అన్నారు. రుణమాఫీ సమస్యలు ఉంటే పరిష్కరించేందుకు రాష్ట్ర స్థాయిలో గ్రీవెన్స్ పోర్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని, రైతులకు ఇబ్బందులు తలెత్తితే గ్రీవెన్స్ పోర్టల్‌లో సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, లీడ్ బ్యాంక్ అధికారి తిరుపతి, వ్యవసాయ శాఖ అధికారులు, బ్యాంక్ బ్రాంచి మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో అధికారుల తనిఖీలు

**- మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలి**

**- మెనూ పాటించాలని సిబ్బందికి సూచనలు**

*జనగామ కలెక్టరేట్, జూలై 18 ప్రభాతవార్త :*

జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా మండలాల అధికారులు మధ్యాహ్న భోజనం అమలుతీరుపై గురువారం తనిఖీలు చేశారు. అనంతరం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలుసూచనలు చేశారు. ఈసందర్భంగా పలు వురు అధికారులు మాట్లాడుతూ ప్రతీ గురువారం పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు తీరుపై తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. తనిఖీల్లో భాగంగా మధ్యాహ్న భోజన నిర్వాహకులకు పలు సూచనలు చేశామన్నారు. మెనూ ప్రకారం వంటలను చేస్తున్నారా లేదా అనే అంశాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వంటగది పరిశుభ్రతను పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే తాగునీరు, మరుగు దొడ్లు, మూత్రశాలలు తదితర వాటిని తనిఖీ చేసి ఎప్పటి కప్పుడు పరి శుభ్రంగా ఉంచు కోవాలని సూచిం చారు. అనం తరం విద్యార్థులతో కలిసి వారంతా భోజనం చేశారు. తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించే విధంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా తగిన జాగ్రత్త చర్యలు తీసు కున్నారు. తనిఖీల్లో ఎంపీ డీవోలు, తహీసల్దార్లు, గ్రామ పంచా యతీ ప్రత్యేక అది.కారులు, పంచా యతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



# పారదర్శకంగా బదిలీల కౌన్సిలింగ్ ప్రక్రియ

**బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే**

**పాల్గొన్న హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్, డిఆర్ఓ**

*పోచమ్మ మైదాన్, జులై 18, ప్రభాతవార్త*



పారదర్శకంగా బల్దియా ఉద్యోగులు, సిబ్బందికి బదిలీల కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్టు బదిలీ కమిటీ కన్వీనర్ బల్దియా కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు గురు వారం బల్దియా ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ హాల్‌లో బల్దియా సిబ్బంది అయిన జూనియర్ అసిస్టెంట్, బిల్ కలెక్టర్‌లు, వార్డు ఆఫీసర్లు, నాల్గో తరగతి ఉద్యోగులకు నిర్వహించిన బదిలీల కౌన్సిల్ ప్రక్రియలో హన్మకొండ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) రాధిక గుప్తా, డిఆర్ఓ గణేష్‌తో కలిసి పాల్గొని నిర్వహణ తీరును పరిశీలించి సమర్ధవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.

# పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి

**లోతట్టు ప్రాంతాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ శ్రీజా**

*ఏటూర్‌నాగారం, జూలై 18, ప్రభాతవార్త :*



ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో గురువారం ములుగు జిల్లా అడి షనల్ కలెక్టర్ శ్రీజా పర్యటించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని 4,5 వార్డులలో లోతట్టు ప్రాంతాలను సందర్శించి సైడ్ డ్రైనేజీలు ఏర్పాటు చేసి వర్షపు నీరు నిల్వ లేకుండా తగు చర్యలు చేప ట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాత బస్టాండ్ సె ంటర్ నందు అటవీశాఖ పూర్వ కార్యాలయం స్థలంను సంద ర్శించగా గతంలో రెవెన్యూ అధికారులు ఐదెకరాల స్థలంను గ్రామ పంచాయతీకి అప్పగించగా అట్టి స్థలంపై అటవీశాఖ అధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని గ్రామ పంచాయతీ అధికారులు అడిషనల్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఆమె స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి సమ స్యను పరిష్కరిస్తానని అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీలో అధి కారులతో మాట్లాడుతూ వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచి ంచారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జగదీశ్వర్, ఎంపిడివో రాజ్యలక్ష్మి, ఎ ంపివో కుమార్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, బిల్ కలెక్టర్ సర్వ వెకయ్య, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. అత్యవసర సేవలకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఫ్రభుత్వ యంత్రాంగం అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనలు మేరు రానున్న ఐదు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలిపారు. లోతట్టు ప్రాంతాలు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ సమయంలో వర్షం వస్తుందో తెలీదు కాబట్టి ముంపు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పొంగి పొర్లే నది నాలాలు దాటకుండా గ్రామాలలో టాంటాం ద్వారా విస్త్రతంగా అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పొంగిపొర్లే వాగులు, రహ దారుల్లో ప్రజలు రవాణా చేయకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. ప్రజలు అత్యవసర సేవలకు తహసిల్దార్, ఎంపీడీఓ, గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ

*లింగాలఘణపురం, జూలై 18 ప్రభాతవార్త :*



లింగాలఘణపురం మండలకేంద్రంలోని కేబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య చెక్కులు పంపిణీ చేశారు. గురువారం మండలకేంద్రంలోని కేబీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీతోపాటుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్య హాజరై లబ్ధిదరులకు చెక్కులను అందచేశారు. స్టేషన్‌ఘన్‌పూర్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి, పార్టీ జిల్లా నాయకులు కొల్లూరి శివ, బొల్లంపల్లి నాగేందర్, బోయిని రాజు, పోరెడ్డి మల్లారెడ్డి, లొక్కుంట్ల ప్రవీణ్, శ్రీపాల్‌రెడ్డి, ఋషిగంపల ఉపేందర్, తీగల సిద్దుగౌడ్, తీగల శ్రీనివాస్‌గౌడ్ తోపాటు మండల ముఖ్యనాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీపై కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

*తరిగొప్పుల, జూలై 18 ప్రభాతవార్త :*



జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశానుసారం కాంగ్రెస్ మండలపార్టీ అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ఆరుగ్యారంటీలలో ఒకటైన రైతు రుణమాఫీ చేసినందుకు గాను మండలకేంద్రంలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం రైతు వేదికవద్ద సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి సీఎం వీడియో కాన్ఫరెన్స్, అధికారులు, రైతు సోదరులతో కలిసి రుణమాఫీ విడుదల కార్యక్రమాన్ని వీక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, అన్నిగ్రామశాఖ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారు

### -ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

*పాలకుర్తి, జూలై 18 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రైతులకు ఇచ్చిన మాట ప్రకారం కంటే ముందే రైతు రుణమాఫీ చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గురువారం పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్‌రెడ్డి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాటాలనడుతూ రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, లక్షల మంది రైతుల కండ్లలో ఆనందం చూస్తున్నామని, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వం దేశంలో ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంలో సంతోషంగా ఉన్నారని, అర్హులైన రైతులందరికి ఆగస్టు 15వరకు రెండులక్షల రైపాయల రుణమాఫీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో నియోజకవర్గ రైతులతోపాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు గిరగానికుమారస్వామి, ప్రధాన కార్యదర్శి బైరు భార్గవ్, కొడకండ్ల మార్కెట్ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ధరావత్ రాజేష్‌నాయక్, పార్టీ ముఖ్యనాయకులు యువజన నాయకులు, సోషల్‌మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మీ-సేవా ను ప్రారంభించిన ఎమ్మార్వో

*చిల్పూర్, జూలై 18 ప్రభాతవార్త :*



చిల్పూర్ మండలకేంద్రంలో ఎమ్మార్వో సరస్వతి మీ సేవా ను గురువారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మార్వో సరస్వతి మాట్లాడుతూ మీసేవా ద్వారా విద్యార్థులకు సర్టిఫికెట్లు, రైతులకు పహాణీలు అందించడంలో మండలంలో అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ కాల్వల శ్రీనివాస్, బీఆర్ఎస్‌పార్టీ మండల యూత్ అధ్యక్షులు నారగోని రవిచంద్ర, మాజీసర్పంచ్ పిట్టల మహేందర్, ఊరడి సతీష్; మీసేవా నిర్వాహకులు పిట్టల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌లపై అవగాహన కల్పించిన సీఐ

*పాలకుర్తి, జూలై 18 ప్రభాతవార్త :*




పాలకుర్తి మండలం కార్మిల్ కాన్వెంట్ హైస్కూల్‌లో సీపీ అంబర్ కిషోర్ ఆదేశానుసారం స్కూల్ యాజమాన్యానికి, విద్యార్థులకు బస్‌డ్రైవర్లకు సైబర్ క్రైం, సీసీకెమెరాల పై సీఐ మహేందర్‌రెడ్డి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లింగారెడ్డి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, యాకయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టెలీకాన్ఫరెన్స్ కార్యక్రమంలో పాల్గొన్న రైతులు

*చిల్పూర్, జూలై 18 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలం లింగంపల్లి రైతు వేదిక క్లస్టర్‌లో ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం టెలీకాన్ఫరెన్స్‌లోఓ రైతులతో మాట్లాడుతూ శుభాకాంక్షలు తెలిపారు. రుణమాఫీ రైతులు మాట్లాడుతూ రుణం మాఫీ అయినందున వారి పిల్లలను ఉన్నతచదువులు చదివిస్తామని సంతోషంగా తెలిపారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్వో సరస్వతి, బుగులు వేంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీధర్‌రావు, మండల అధ్యక్షులు గడ్డమీది సురేష్, జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మణ్‌రెడ్డి, మామిడాల లింగారెడ్డి, బీసీసెల్ మండల అధ్యక్షులు కందకోలు బాలరాజ్, రంగురమేష్, అధికారులు, మండల రెవెన్యూ, వ్యవసాయ శాఖ సంభందించిన అధికారులు, జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ, ఎంపీటీసీలకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపిన శ్రీధర్‌రావు

*చిల్పూర్, జూలై 18 ప్రభాతవార్త :*

చిల్పూరు మండలకేంద్రంలో గురువారం వరలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన ఎంపీపీ, ఎంపీటీసీల పదవీ విరమణ కార్యక్రమంలో శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి శాశ్వత ధాత, ఆలయ మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన వీడ్కోలు సమావేశంలో పదవీవిరమణ పొందుతున్న ఎంపీపీలు, ఎంపీటీసీలకు శాలువాలతో సత్కరించి పూలబోకే అందచేసి శుభాకాంక్షలు తెలియచేశారు.

## ఎమ్మార్వో చేతులమీదుగా ఫోటోఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ

*చిల్పూర్, జూలై 18 ప్రభాతవార్త :*



చిల్పూరు మండలకేంద్రంలోని మండల కార్యాలయంలో ఎమ్మార్వో సరస్వతి చేతుల మీదుగా హైదరాబాద్‌లోని ఎల్‌బీనగర్ కేబీఆర్ కన్వేన్షన్ నందు ఈనెల 26,27,28తేదీలలో జరుగబోయే ఫోటోగ్రాఫర్ల ఎక్స్‌పో పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కర్ణకంటి నాగరాజ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు కీర్తి ప్రభాకర్, మండల మాజీ అధ్యక్షులు తాళ్లపల్లి ప్రసాద్, మండల ఫోటోగ్రాఫర్ సభ్యులు పిట్టల రాకేష్, కనకం రఘు, నారగోని రాజశేఖర్, అన్నం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

*నెల్లికుదురు, జూలై 18, ప్రభాతవార్త*

మండలంలోని మునిగలవీడు గ్రామంలో రైతులకు రూ.2లక్షల రుణమాఫీని ఏకకాలంలో చేయడంతోపాటు రుణమాఫీ ప్రక్రియను గురువారం ప్రారంభించడాన్ని స్వాగతిస్తూ గ్రామ కాంగ్రేస్ పార్టీ అద్యక్షులు ఇసంపల్లి వెంకట్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులరు రూ.2లక్షలు రుణమాఫీని ఏకకాలంలో చేస్తామని హామీ ఇచ్చిన నేపద్యంలో అన్నమాట ప్రకారం కాంగ్రేస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకుంటుందన్నారు.ఎన్నికల హామీలకు కాంగ్రేస్ పార్టీ కట్టుబడి ఉందని ఈ క్రమంలో తెలంగాణ ప్రజలకు 6గ్యారెంటీలను అమలు చేసి తీరుతుందని వీటిలో ఇప్పటికే ఉచిత బస్సు,ఉచిత విద్యుత్,రూ.5వందలకే గ్యాసు,ప్రస్తుతం రూ.2లక్షలు రుణమాఫీ చేసిందని,త్వరలో మిగితా పథకాలను అమలు చేయబోతుందన్నారు.ఏక కాలంలో రుణమాఫీ చేయడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో దేశబోయిన ముత్యాలు,పట్నంశెట్టి నాగరాజు,కొలిపాక వెంకన్న,ఇసంపెల్లి యాకయ్య,అనంతరెడ్డి,ఇసంపెల్లి ఉపేందర్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు పూర్వ విద్యార్థుల అపూర్వ కానుక

### అభినందించిన తహాశీల్దార్,ఎస్సై

*నెల్లికుదురు, జూలై 18, ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని జడ్పిఎస్ఎస్ పాఠశాలకు చెందిన 1999..2000వ విద్యాసంవత్సరం 10వ తరగతి విద్యానభ్యసించిన పూర్వ విద్యార్థులు పాఠశాలకు తమ గుర్తుగా రూ.1లక్ష విలువ చేసె వాటర్ ప్యూరిఫైడ్ మిషన్‌ను స్థానిక తహాశీల్దార్ కోడిచింతల రాజు,ఎస్సై క్రాంతి కిరణ్,ఎంఈఓ గుగులోతు రాము చేతుల మీదుగా పాఠశాలకు బహుకరించి తమకు పాఠశాలపట్ల ఉన్న మమకారాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధులు తహాశీల్దార్,ఎస్సై,ఎంఈఓలు మాట్లాడుతూ...విద్యార్థులు బాల్యంలో చదువుకున్న పాఠశాలను గుర్తుపెట్టుకుని,ఎక్కడెక్కడో స్థిరపడ్డ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి నేడు పాఠశాలకు నిత్యం ఉపయోగపడే నీటి శుద్ధీకరణ యంత్రాన్ని అందించడం అభినందనీయమని కొనియాడారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ....తాము ఇటీవల ఇదే పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నామని,ఈ కార్యక్రమం నిర్వహించుకుంటుండగా మా అందిరిలో వచ్చిన అలోచనే నేడు పాఠశాలకు బహుమతి అందించేలా చేసిందన్నారు.భవిష్యత్‌లో పాఠశాలల్లో తాము అనేక కార్యక్రమాలు చేపడుతామన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్‌ఎం రవి,ఎస్ఎంసీ చైర్మెన్ పొన్నం మమతతోపాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## దేవాలయ భూములను పరిరక్షించాలి

*నెల్లికుదురు, జూలై 18, ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీరంగనాయక స్వామి దేవాలయ భూములను పరిరక్షించాలని కోరుతూ మండల కేంద్రానికి చెందిన విశ్వహిందు పరిషత్ పరిరక్షణ సమితీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ కోడిచింతల రాజుకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దేవాలయానికి ఉండబడిన భూములను కొందరు తమ పేర్లపై పట్టాలు చేయించుకుని చివరకు బ్యాంక్ రుణాలు, రైతు భందు కూడ పొందుతున్నారని, దేవుని భూములకే రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు పట్టించుకుని దేవుని భూములను స్వాధీనం చేసుకుని పరిరక్షించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఇదే విషయమై దేవాదాయ శాఖ అధికారులకు వినతిపత్రాన్ని అందచేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందు పరిషత్ పరిరక్షణ సమితీ నాయకులు వెల్మాచి నాగయ్యశాస్త్రి, కొత్త సమ్మిరెడ్డి, భవాని ప్రసాద్, కస్తూరి శంకర్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సభ్యత్వం నమోదు ప్రారంభం

*తొర్రూరు, జులై 18, ప్రభాతవార్త*

తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు (143)ల సభ్యత్వం నమోదు ను ప్రారంభించినట్లు సంఘం జాతీయ కౌన్సిల్ సభ్యుడు తీగల కృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు జలకం శేఖర్, తెలిపారు. గురువారం స్థానిక విశ్రాంతి భవనంలో సభ్యత్వ నమోదు కార్యక్రమంను ప్రారంభించి వారు మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్టుల పాత్ర ఎంతో ఉందని, మొదటి సారిగా అల్లం నారాయణ అధ్యక్షులుగా జర్నలిస్టుల సంక్షేమం కోసం నిధులు కేటాయించి జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న జర్నలిస్టులు సభ్యత్వం నమోదు, పాత సభ్యులు రెన్యూయల్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు దేవరకొండ కృష్ణప్రసాద్, గజ్జెల వినోద్ రెడ్డి, ఇమ్మడి రాంబాబు, తాటి కొండ సదాశివరావు, సాదు సుమన్, బందు శ్రీధర్, ఆకుతోట యాకన్న, సిరికొండ విక్రమ్, గట్టు కిరణ్, పంతం సురేందర్, మహేష్, ఎండి అమిర్, అంకం సురేష్, రాయిశెట్టి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూర్భా పాఠశాల భవనం పూర్తయ్యేనా

*చిన్నగూడూరు, జూలై18, ప్రభాతవార్త*

మండలకేంద్రంలో కస్తూర్భా పాఠశాల నిర్మాణానికి మాజీ ఎమ్మెల్యే 2020లో రూ.3.50కోట్ల వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభించారు. మండలకేంద్రానికి చెందిన రైతు తన భూమిని లాక్కున్నారని పలుమార్లు అధికారుల చుట్టూ, ప్రజాప్రతినిధుల చుట్టూ తిరిగినా న్యాయం జరుగలేదని అతను కోర్టు నుండి స్టే ఆర్డర్ తేవడంతో కస్తూర్భా పాఠశాల నిర్మాణం అర్ధాంతరంగా ఆగిపోయింది. నూతనంగా ఏర్పడ్డ మండలంలో సొంత భవనాలు లేక అవస్థలు పడుతుంటే కస్తూర్భా పాఠశాల నిర్మాణం ప్రారంభమై ఆగిపోయింది. ప్రస్తుతం మండలంలో స్థానిక ఎస్టి హాస్టల్లో కస్తూర్భా పాఠశాల తరగతులు నిర్వహించడం జరుగుతుంది. ఇటీవల కాలంలో చిన్నగూడూరు మండల కేంద్రానికి డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రునాయక్ వచ్చిన సందర్భంలో మండలకేంద్రానికి చెందిన ప్రజలు కస్తూర్భా పాఠశాల నిర్మాణం గురించి తెలియజేయగా స్థానికంగా ఉన్న తహశీల్దారుకు సమస్యను వెంటనే పరిష్కరించాలని చెప్పడంతో కాంట్రాక్టర్‌ను సంప్రదిచంగా 70శాతం పనులు పూర్తి అయ్యాయని కోర్టు అనుమతులు రాగానే పనులు మొదలు పట్టినట్లు చెప్పడం జరుగుతుందని తెలిపినట్లు చెప్పారు. కస్తూర్భాపాఠశాల నిర్మాణం ఇప్పట్లో పూర్తి అయ్యేనా అని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.



## దివ్యాంగులకు ఉపకరణాల పంపిణి చేసిన కలెక్టర్, ఎమ్మెల్యే

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



వరంగల్ ఏనుముల మార్కెట్ యార్డు ఆవరణంలో జిల్లా సంక్షేమ శాఖ అలిమ్కో సంయుక్త ఆధ్వర్యంలో గురువారం వరంగల్ జిల్లాలోని వరంగల్ తూర్పు వర్దన్నపేట నియోజకవర్గాలకు చెందిన 102 మంది దివ్యాంగులకు 42లక్షల విలువైన 102 బ్యాటరీ ట్రైసైకిళ్లు, 2లక్షల70 విలువైన 6 లాప్టాప్, ఐఐటిలో సీటు సాధించిన దివ్యాంగురాలికి ఫుల్లీ ఆటోమెటెడ్ త్రిచక్ర వాహనాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా, వర్దన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటీ సులోచన, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా సంక్షేమ అధికారి హైమావతి, ఆలింకో అధికారులు సంబంధిత శాఖల అధికారులు, దివ్యాంగులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇండ్ల స్థలాలు, పక్కా ఇళ్ల నిర్మాణం కోసం ఉద్యమం తీవ్రతరం చేస్తాం

**-సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి**

*హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:*



పేదల ఇండ్ల స్థలాలు పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఉద్యమం తీవ్ర తరం చేస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి అన్నారు. సిపిఐ కమలాపురం మండల సమితి ఆధ్వర్యంలో గురువారం ఎమ్మార్వో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా రెండు సంవత్సరాల క్రితం నుండి ఇళ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించుట కోసం డబుల్‌బెడ్‌రూమ్‌లు పంచాలని సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు కొనసాగుతున్నాయని, వేలాదిమది నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన ప్రజలు ప్రభుత్వ భూములలో వేసుకొని గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని అన్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు గత టీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సార్లు విన్నవించినా కూడా పూర్తిగా నిర్లక్ష్యం చేసి ప్రజలను నిరోత్సావా పరిచిన చరిత్ర టిఆర్ఎస్ ప్రభుత్వముకుందని రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ఇండ్ల స్థలాలు, పక్కా ఇల్లు నిర్మించుటకై డబుల్‌బెడ్‌రూమ్ పంపిణి చేసినఆతమని హామి ఇచ్చిందని, హామీని నెరవేర్చుడం కోసం, పేదలకు బడుగు, బలహీన వర్గాలకు ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అదరి శ్రీనివాస్, ఏఐటియుసి జిల్లా ప్రధాన జిల్లా కార్యదర్శి జక్కు రాజుగౌడ్, నాయకులు ధర్ముల రామ్మూర్తి, మండల కార్యదర్శి నకిర్తి ఓదేలు, బాలరాజు, శంకర్, జెరిపోతుల లచ్చన్న, బొజ్జలక్ష్మి, శిరిష తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీపై కాంగ్రెస్ సంబురాలు

*భీమదేవరపల్లి ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీ విడుదల చేయడంతో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరిపారు. గురువారం అంబద్కేర్ చౌరస్తా వద్ద మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు రైతు రుణమాఫీ సంబరాల ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిట్టెంపల్లి ఐలయ్య, మాజీ ఎంపీపీ అశోక్ ముఖర్జీ ముఖ్యఅతిధిగా హాజరై సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రైతులకు రుణమాఫీ చేసి ఆర్థిక భరోసా కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులైన కొలుగూరి రాజు, ఆదరి రవి, చంద్రశేఖర్ గుప్తా, మీసం మహేష్, గజ్జల రమేష్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నారగోని నరేందర్, గ్రామ శాక అధ్యక్షులు గుడికందుల రాజు, గ్రామ శాఖ కార్యదర్శి అల్లపు శీను తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి రైతును రుణ విముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



హనుమకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి ఆదేశం మేరకు జిల్లా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు గురువారం హనుమకొండ అంబేద్కర్ సెంటర్లో రేవంత్‌రెడ్డి, భట్టి విక్రమార్కలకు రైతులు కాంగ్రెస్ శ్రేణులకు పాలాభిషేకం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తొమ్మిదేళ్ల రైతు నిరీక్షణకు గ్రహణం తొలగిందన్నారు. అధికారంలోకి వచ్చిన ఆరు నెలలకే కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ చేసింది. తెలంగాణ వ్యవసాయ చరిత్రలో ఇది సువర్ణక్షరాలతో లికించాల్సిన రోజన్నారు. రైతన్నల కోసం రుణమాఫీ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వంమన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ 12 డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 వరకు రైతుల పేరిట ఉన్న బకాయిలకు రుణమాఫీ వర్తిస్తుందన్నారు. ప్రతి రైతులను రుణవిముక్తి చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. రుణమాఫీ పేరుతో కేసిఆర్ లాగా మాటలు చెప్పి రైతులకు మభ్యపెట్టడం లేదు. రైతు ఆత్మగౌరవాన్ని నిలబెట్టడానికే రూ. 2లక్షల రైతు రుణమాఫీ అన్నారు. అందుకే ఏక మొత్తంలో రూ. 2లక్షల రుణమాఫీ పూర్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, జక్కుల రవీందర్, శ్రీమాన్, విజయశ్రీ, రజాలి, మామిండ్ల రాజు, మాజీ కార్పొరేటర్లు నసీం, జహాన్, ఏ.నాగరాజు, నెకొనంకడ కిసాన్ వి.రవీందర్, బోడా దిన్న, అనుబంధ సంఘాల అధ్యక్షులు బంక సరళ, అజీజ్ ఉల్లాబిగ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ శ్రవణ్, సీనియర్ నాయకులు మహమ్మద్ అంకుష్, పులి రాజు, సయ్యద్, రజాలి, మండల సమ్మయ్య, నల్ల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ సిసిసి బ్యాంక్ వద్ద రైతుల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**-టైస్కాక్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు**

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

హనుమకొండ డిస్టిక్ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ వద్ద రైతులు, కాంగ్రెస్ శ్రేణులు, రైతు రుణమాఫీ సంబరాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. రైతులు డప్పులు వాయిద్యాలతో పాటు బానాసంచా పేల్చి బెలూన్‌ల్లు ఆకాశంలో ఎగురవేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ ఈ రోజున దేశంలో ఎవరు చేయలేని సాహసాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేశారని, రైతులకు ఒకేసారి రుణమాఫీ చేసి రైతుల కుటుంబాల్లో ఆనందోత్సవాన్ని ముఖ్యమంత్రి నింపారని నిజంగా ఇది రైతు రాజ్యమని అన్నారు. రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం భారతదేశంలో ఏ ప్రభుత్వం కూడా తీసుకోలేదని తీసుకున్న ఒకేసారి రుణమాఫీ ఎవరు చేయలేదని ఇటువంటి సాహసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్‌రెడ్డి తీసుకున్నారన్నారు. రేవంత్‌రెడ్డికి రుణపడి ఉంటామని అన్నారు. వరంగల్ జిల్లాలో 78వేల మందికి రుణమాఫీ అవుతుందని అన్నారు. ఈ రుణమాఫీకి మొత్తం జిల్లాలో 528 కోట్లు అవుతుందని అన్నారు. మా డీసీసీ బ్యాంకులో రైతులు సన్నకారు, చిన్నకారు రైతులు రెండు లక్షల వరకే తీసుకున్నారని అంతకు ముంచి ఎక్కువ రుణాలు తీసుకోలేదని అన్నారు. ఒకవేల రెండు లక్షలకు పైగా 5వేలు పదివేలు అదనంగా తీసుకొని ఉంటే వారు ఆ డబ్బులు చెల్లిస్తే రెండు లక్షల వరకు రుణమాఫీ అవుతుందని అన్నారు. చరిత్రలో ఈ రోజు రైతులకు పండుగ రోజు అని రైతుల పక్షాన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రవీందర్‌రావు తెలిపారు.



# రైతును రాజును చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్‌ప్రభుత్వం

## -సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్



గార్ల, జులై18 ప్రభాతవార్త:
ఆరుగాలం కష్టడుతు దేశానికి తిండిగింజలు అందించే దేశానికి వెన్నుముకగా నిలుస్తున్న రైతన్నను రాజును చేయడమే లక్ష్యంగా తెలంగాణ కాంగ్రెస్‌ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గప్రసాద్ అన్నారు. రైతురుణమాఫి సంబురాలు గురువారం స్థానిక నెహ్రుసెంటర్‌లో కాంగ్రెస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సొసైటి చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఎంపిపి భట్టు నాగరాజు ముఖ్యఅతిధులగా పాల్గొని భాణాసంచాపేల్చి రాష్ట్రముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరంకనకయ్యచిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతు గతబిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని లక్షలకోట్ల అప్పుల ఊబిలో దింపినా ఎన్నికల సమయంలో ప్రజలకు, రైతన్నలకు ఇచ్చిన హామీల నెరవేర్చడంలో వెనక్కి తగ్గేది లేదని ఇచ్చిన మాటప్రకారం మడమతిప్ప కుండా ఏకకాలంలో రైతురుణమాఫి కార్యక్రమాన్ని ప్రారంభించి ఒక్కరోజులోనే 11,50,000 రైతుల వారి అకౌంట్‌లో ఏడుకోట్ల రూపాయలు జమచేసి రైతన్నకు అండగా నిలబడిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మొదటి దఫాగా లక్షరూపాయల రుణమాఫి అందించి రైతు సంక్షేమం కోసం పాటుపడిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరావు, కృషిచేసిన సహచర మంత్రులందరికి కృతజ్ఞతలు తెలిపారు. గత10సంవత్సరాల కాలంలో రైతులు ఎటువంటి ప్రతిఫలానికి నోచుకోకుండా ఉన్నటువంటి తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రుణమాఫి లభించడంతో రైతులు, నాయకులు పెద్దఎత్తున సంబురాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో పోచారం ఎంపిటిసి మన్నేపల్లి సుగుణాదేవి, గోపాలపురం ఎంపిటిసి ధనియాకుల రాజకుమారి, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజిచైర్మన్ భూక్య నాగేశ్వరావు, సొసైటి డైరక్టర్లు ఆడెపు వెంకటేశ్వర్లు, వెంకటేశ్వర్లు, మండల కాంగ్రేస్ సీనియర్ నాయకులు మండారాముగౌడ్, చిలకబాబు, రూపాబాయి, కట్టాశ్రీనివాస్, మన్నేపల్లివెంకయ్య, కోలకుమార్‌గౌడ్, మండల యూత్‌కాంగ్రెస్ అద్యక్షులు గుగులోత్ శ్రీనివాస్, యాకూబ్‌పాష, లింగాల నాగేశ్వరావు, మాళోత్ సురేష్, అశోక్, ఎద్దులక్ష్మయ్య, హరి, కడియం వెంకన్న, యూత్‌నాయకులు, రైతులు, తదితరులున్నారు.

## ఘనంగా రైతురుణమాఫి సంబురాలు



గార్ల, జులై18 ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్రప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయశాఖ ఆద్వర్యంలో గురువారం రైతురుణమాఫి సంబురాలను ఘనంగా నిర్వహించారు. స్థానిక నెహ్రుసెంటర్ నుండి డిజెపాటలతో కాంగ్రెస్‌పార్టి నాయకులు, రైతులు ప్రధానవీధుల గుండా సంబురాలు చేసుకుంటు ప్రదర్శనగా బయలుదేరి రైతువేధిక చేరుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు మొదటి విడతలో 1838మంది రైతులకు లక్షరూపాయల చొప్పున రుణమాఫి నిధులు వారి బ్యాంకు ఖాతాలో జమచేయడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు ఈసందర్బంగా తెలిపారు. రైతువేధికలో ఏర్పాటు చేసిన ఎల్ఈడి టివిలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చేసిన రుణమాఫి నిధులు ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించారు. ఈకార్యక్రమంలో ప్రాదమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అద్యక్షులు వడ్లమూడి దుర్గాప్రసాద్, జడ్పిటిసి జాటోత్ ఝాన్సిలక్ష్మి, ఎంపిపి భట్టు నాగరాజు, తహశీల్దార్ రవీందర్, ఎస్సై ఎన్.జీనత్‌కుమార్, విద్యుత్ ఏఈ మహేందర్‌బాబు, ఏఈఓలు మనోజ్‌కుమార్, రాజశేఖర్, ప్రశాంత్, మండల కాంగ్రెస్ అద్యక్షులు ధనియాకుల రామారావు, ఎంపిటిసిలు మన్నేపల్లి సుగుణాదేవి, ధనియాకుల రాజకుమారి, మాజి సర్పంచు అజ్మీర బన్సిలాల్, ఏఎంసి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, పార్టి సీనియర్ నాయకులు మండా రాముగౌడ్, చిలకబాబు, రూపాబాయి, మన్నేపల్లి సైదయ్య, ఆడెపు వెంకటేశ్వర్లు, రైతులు నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## ఆసుపత్రి సమస్యలపై ఐద్వఆద్వర్యంలో కలెక్టర్‌కు వినతి



గార్ల, జులై18 ప్రభాతవార్త:
మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన 30పడకల ఆసుపత్రిలో పూర్తిస్థాయిలో వైద్యులు, వైద్యసిబ్బందిని, మహిళా వైద్యురాలిని నియమించాలని ఐద్వజిల్లా అద్యక్షురాలు కందునూరి, మండల కమిటి ఆద్వర్యంలో గురువారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందించి కోరారు. స్థానిక సిహెచ్‌సిలో సమస్యలను పరిష్కరించాలని కోరుతు మూడురోజుల పాటు ఐద్వమండల కమిటి ఆద్వర్యంలో నిరహారదీక్ష చేపట్టి జిల్లా ఉన్నతాధికారుల హామీల మేరకు దీక్ష విరమించిన సంగతి విదితమే. ఐద్వ మండల కమిటి ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించి అనంతరం వినతిపత్రం అందించారు. ఈసందర్బంగా ఆమే మాట్లాడుతు గతంలో మండలంలో డెంగ్యూజ్వరాలతో అనేకమంది ప్రాణాలు కోల్పోయారని, పూర్తిస్థాయిలో వైద్యులు, సిబ్బంది లేకపోవడంతో మండల గిరిజన ప్రజలకు సరియైన వైద్యం అందుకోలేకపోతున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే పూర్తిస్థాయిలో వైద్యులను, వైద్యసిబ్బందితో పాటు మహిళా వైద్యురాలిని నియమించాలని, అంతేకాకుండా ఆసుపత్రిలో పోస్టుమార్టం గది నిర్మాణం చేపట్టాలని అన్ని రకాల రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. వినతిపత్రం అందించిన వారిలో మండల అద్యక్ష, కార్యదర్శులు మల్లెల నాగమణి, అలవాల సత్యవతి, నాయకులు చింతమౌనిక, తాళ్లపల్లి రమా, కందునూరి సుజాత, వంగూరిపద్మ, బాణోత్ ఝాన్సి, బాడిశలక్ష్మి, వంగూరి మరియమ్మ, తదితరున్నారు.

## నిరుద్యోగ మహాధర్నాను జయప్రదం చేయండి

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
భారతీయ జనతా యువ మోర్చా అసెంబ్లీ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం స్థానిక బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ మాట్లాడుతూ.. ఈనెల 20వ తేదీన హైదరాబాద్ ఇంద్ర పార్క్ దగ్గర జరుగు నిరుద్యోగ మహాధర్నాను విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు భువనగిరి సదానందం గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ మహేష్, భువనగిరి పట్టణ అధ్యక్షులు కానుకుంట్ల రమేష్, వివిధ మండలాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇచ్చి మాటను నెరవేర్చిన ప్రభుత్వం

ఆలేరు ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం సందర్భంగా సంతోషం వ్యక్త పరుస్తూ టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ ఎన్నికల కోకన్వీనర్ పల్లె శ్రీనివాస్ గౌడ్ రైతులతో కలిసి ఆలేరు మండల కేంద్రం మంతపురి గ్రామంలో స్థానిక గౌడ సంఘం భవనంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని సోనియమ్మ ఆశీస్సులతో రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 నాటికి రైతులకు రుణమాఫీ చేస్తామని ఎన్నికల్లో సందర్భంగా ప్రజలకు రైతులకు చెప్పడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం 2 లక్ష రుణమాఫీ చేస్తున్న సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డి ఆలేరు నియోజకవర్గ ప్రజల తరపున ఆలేరు రైతాంగం తరపున హృదయ పూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు నోముల చంద్రశేఖర్, గౌడ రాజాలు, నర్సయ్య, బిట్కూరి మల్లయ్య, ఐలి శ్రీను, నర్సింహులు, భాస్కర్, లింగం, సిద్ధులు, సత్తి, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బ్యాగులు, పెన్నుల పంపిణీ

గుండాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని బీసీ కాలనీ నివాసి, చెన్నైలో స్థిరపడిన బాసాని రామకృష్ణ స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు గురువారం పాఠశాల పిల్లలందరికీ ఉచితంగా బ్యాగులు, పరీక్ష ప్యాడులు, పెన్నులను పంపిణీ చేసి పలువురి మన్ననలు పొందారు. పంపిణీ కార్యక్రమం అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రభుత్వ బడిలో అందే నాణ్యమైన విద్యను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఆర్‌పి దేవనబోయిన లింగయ్య, ఇంచార్జి టీచర్ వెంకటేశ్వర్లు, కోడపర్తి సాయి, మేకల రమేష్, డి.ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కుతడి సురేష్

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన ఎరుకల ముద్దు బిడ్డ కుతాడి సురేష్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గు రువారం నియామక పత్రం అంద ుకున్నారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం హైద రాబాద్ రాష్ట్ర గౌరవ సలప ాదాం ులు శ్రీరామ్ సదానందం, రాష్ట్ర అధ్యక్షుడు లోకినీ రాజు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుతడి రవికుమార్, రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నియామక పత్రం అందుకున్న సందర్భంగా మాట్లాడుతూ.. నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

